శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త

శక్తి యాప్ మీతో ఉంటే సర్వ శక్తులు మీతో ఉన్నట్టే

- మహిళలను ఉద్దేశించి ఐజి రాజకుమారి
- జిల్లాలో ఆపరేషన్ చిన్నారి తల్లి కార్యక్రమం విజయవంతం

నెల్లూరు క్రైమ్, మార్చి 28, ప్రభాతవార్త : నగరంలోని స్వర్ణ వేదిక కళ్యాణ మండపంలో శనివారం జిల్లా ఎస్పీ అజిత వేజెండ్ల అధ్యక్షతన నిర్వహించిన ఆపరేషన్ చిన్నారి తల్లి కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి విమెన్స్ సేఫ్టీ వింగ్ ఐజి బి.రాజకుమారి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ శక్తి యాప్ మీతో ఉంటే సర్వ శక్తులు మీతో ఉన్నట్టేనని మహిళలు ఉద్దేశించి అన్నారు. నెల్లూరు జిల్లాలో ముగ్గురు మహిళా పోలీస్ అధికారుల నాయకత్వం అభినందనీయం అన్నారు. నేటి బాలికలు - రేపటి ఏలికలుగా అభివర్ణించారు. మహిళలు, చిన్నారుల భద్రత కోసం రాష్ట్ర పోలీస్ శాఖ ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఉమెన్ అండ్ చైల్డ్ సేఫ్టీ వింగ్ ద్వారా ఎడ్యుకేట్, ఎంపవర్, ఎన్సూర్ సేఫ్టీ అనే లక్ష్యాలతో కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. శక్తి యాప్ ద్వారా 112 అత్యవసర సేవలు సమీకరించబడినట్లు, అలాగే ఇటీవల శక్తి వెబ్‌సైట్ ప్రారంభించినట్లు వివరించారు. పోక్సో కేసులపై వేగవంతమైన దర్యాప్తు, 60 రోజుల్లో చార్జ్‌షీట్ దాఖలు వంటి చర్యలతో గత ఏడాది 546 మంది నేరస్థులకు శిక్షలు పడినట్లు తెలిపారు. మహిళలు ఎలాంటి భయాందోళనలు లేకుండా ధైర్యంగా ఫిర్యాదు చేయాలని సూచించారు.

జిల్లా ఎస్పీ డా. అజిత వేజెండ్ల మాటాడుతూ

సేఫ్ చైల్డ్ హుడ్ - సస్టైనబుల్ డెవలప్మెంట్ గురించి వివరిస్తూ చిన్నారి రక్షణలో తొలి బాధ్యత తల్లిదండ్రులదే అన్నారు. జిల్లాలో చిన్నారుల భద్రత కోసం చేపట్టిన చర్యలను వివరించారు. అన్ని సబ్ డివిజన్లలో 7 శక్తి టీమ్‌లు ఏర్పాటు చేసామని, 118 హాట్ స్పాట్లు గుర్తించి ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు వివరించారు. పాఠశాలలు, కాలేజీలు, మాల్స్, బస్టాండ్లలో 3,830 అవగాహన కార్యక్రమాలు నిర్వహించామని, 3,615 విద్యాసంస్థల్లో గుడ్ టచ్ - బాడ్ టచ్ కార్యక్రమాలు నిర్వహించామన్నారు. 3,348 విద్యాసంస్థల్లో సెల్ఫ్ డిఫెన్స్ శిక్షణ, 5,572 శక్తి వారియర్ గ్రూపులు ఏర్పాటు చేయడంతో పాటు 215 మహిళా హాస్టళ్లలో భద్రతా తనిఖీలు చేసామన్నారు. మొత్తం 31,675 విద్యార్థినుల భద్రతకు ప్రత్యేక చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. చిన్నారుల భద్రతలో తల్లి పాత్ర అత్యంత కీలకమని, పిల్లలకు మంచి - చెడు స్పర్శలపై అవగాహన కల్పించాల్సిన అవసరాన్ని తెలిపారు. నేరస్థులపై కఠిన చర్యలు తీసుకుంటూ కేసులు నమోదు చేసి కట్టుదిట్టమైన పర్యవేక్షణ చేపడతామని పేర్కొన్నారు.

కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు నిర్వహించిన కరాటే, నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ముఖ్య అతిథి సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎస్బి డీఎస్పీ శ్రీనివాసరావు, ఉమెన్ డీఎస్పీ సత్యనారాయణ, ఏఆర్ డీఎస్పీ చంద్ర మోహన్ సీఐలు, మహిళా పోలీస్ స్టేషన్ సిబ్బంది, జిల్లాలోని అన్ని సబ్ డివిజన్ల శక్తి టీమ్ సభ్యులు పాల్గొన్నారు.

కండలేరులో 46.870 టీయంసీల నీటిమట్టం

రాపూరు, మార్చి 28, ప్రభాతవార్త మండలంలోని కండలేరు జలాశయంలో శనివారం ఉదయానికి 46.870 టీయంసీల నీటిమట్టం నమోదు అయినట్లు కండలేరు ఎఇ అనీల్ కుమార్ తెలిపారు. జలాశయం నుండి హైలెవల్ కెనాల్ ద్వారా 200 క్యూసెక్కులు, లోలెవల్ స్లూయిస్ ద్వారా 200 క్యూసెక్కులు,కండలేరు హెడ్ రెగ్యులేటం ద్వారా 620 క్యూసెక్కుల చొప్పున మొత్తం 1020 క్యూసెక్కుల నీరు అవుట్ ఫ్లోగా వెలుతున్నట్లు ఆయన తెలిపారు.

నెల్లూరు జిల్లా లో ఫిషింగ్ హార్బర్ ఏర్పడడానికి ప్రధాన కారణం ముఖ్యమంత్రి చంద్రబాబు

నెల్లూరు పార్లమెంటు తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బీద రవిచంద్ర



నెల్లూరు, మార్చి 28, ప్రభాతవార్త-వైద్యం : జగన్మోహన్ రెడ్డి, కాకాణి గోవర్ధన్ రెడ్డి లకు ఛాలెంజ్ విసురుతున్నా ! మీ ప్రభుత్వంలో మత్స్యకారులకు ఒక్క వల కానీ, ఒక్క తెప్ప కానీ....కనీసం లక్ష రూపాయల స్కీమ్ కానీ ఇచ్చినట్టు చెప్పగలరా మత్స్యకారుల ప్రయోజనాల కోసం 5 ఏళ్ల వైసీపీ ప్రభుత్వం ఏం చేసిందో ఒక్కసారి జగన్మోహన్ రెడ్డి ఆత్మపరిశీలన చేసుకున్న తర్వాతే జువ్వలదిన్నెకు రావాలి.జువ్వలదిన్నె హార్బర్ కు కనీసం మట్టి రోడ్డు కూడా వేయలేకపోయిన కాకాణి గోవర్ధన్ రెడ్డి (ఆనాటి మంత్రి), రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి లకు మత్స్యకారుల సమస్యలపై మాట్లాడే అర్హత లేదు. మత్స్యకారులకు చిన్న ఇబ్బంది ఏర్పడినా, వారి ప్రయోజనాలకు భంగం కలిగినా శాసనసభ్యులు కృష్ణారెడ్డితో కలిసి అండగా నిలబడతాను. మత్స్యకారుల ప్రయోజనాలే తెలుగుదేశం పార్టీకి ముఖ్యం వైయస్ రాజశేఖర్ రెడ్డి ఇచ్చిన అడ్డగోలు జీవో లను తొలగించి 2 జిల్లాలకు ఫిషింగ్ హార్బర్ ను, రామాయపట్నం పోర్టుని అందించిన ఘనత చంద్రబాబుది నెల్లూరు జిల్లా లో ఫిషింగ్ హార్బర్ ఏర్పడడానికి ప్రధాన కారణం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప రాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడు జగన్ ప్రయోజనాల కోసం ముత్తుకూరు కృష్ణపట్నం నుండి ఓడరేవు(వాన్ పిక్) వరకు ఏ నిర్మాణం రాకుండా దుర్మార్గమైన జీవో విడుదల చేసిన చరిత్ర వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి ది, జగన్మోహన్ రెడ్డిది 1 కి.మీ. సముద్రం కూడా లేని తెలంగాణ రాష్ట్రం 978 కోట్ల ఎన్.సి.డి.సి. కేంద్ర నిధులను ఖర్చు చేస్తే, సుదూర తీర ప్రాంతం ఉన్న ఆంధ్రప్రదేశ్ లో ఒక్క రూపాయి వాడుకోలేకపోయిన అసమర్థ ముఖ్యమంత్రి జగన్. సాగర్ డిఫెన్స్ భారతదేశ ప్రయోజనాలు, రక్షణ రంగ, నావికాదళం ప్రయోజనాల కోసం ఏర్పాటు చేసింది, టెక్నాలజీ మాత్రమే ప్రైవేటు వ్యక్తులది, దానిని నారా లోకేష్ ప్రైవేటుపరం చేస్తున్నారన్నది అర్థ రహితం. 25!! పెట్టుబడులను సాధించి దేశ స్థాయిలో బ్రాండ్ ఇమేజ్ తెచ్చుకున్న నాయకుడు నారా లోకేష్... ఉద్యోగ ఉపాధి అవకాశాల కోసం శ్రమిస్తున్న నారా లోకేష్ పై దుష్ప్రచారం సిగ్గుచేటు.బీద రవిచంద్ర, శాసనమండలి సభ్యులు, నెల్లూరు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు.తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యాలయంలో శాసనమండలి సభ్యులు,నెల్లూరు పార్లమెంటు తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బీద రవిచంద్ర విలేఖరుల సమావేశం ఏర్పాటు చేశారు.

బీద మాట్లాడుతూ

కూటమి ప్రభుత్వంలో మత్స్యకారుల ప్రయోజనాలకు భంగం కలుగుతోందని, దోపిడీ జరుగుతోందని మత్స్యకారులను కాపాడే రక్షకులం తామేనని కాకాణి గోవర్ధన్ రెడ్డి, రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి లు మాట్లాడు తున్నారు. నెల్లూరు జిల్లాలో ఫిషింగ్ హార్బర్, రామాయపట్నం పోర్టు, మత్స్యకారుల వసతులు సుదీర్ఘకాలం సమస్యలుగా మారిపోవడానికి కారణమైన వైసీపీ నేతలు మా గురించి మాట్లాడడం హాస్యాస్పదంగా ఉంది. మత్స్యకారుల సంక్షేమం కోసం ఎన్.ఎఫ్.డి.బి. (నేషనల్ ఫిషరీస్ డెవలప్మెంట్ బోర్డ్) ద్వారా కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన 750 కోట్ల రూపాయలలో ఒక్క రూపాయి ఖర్చు పెట్టని అప్పటి సీఎం జగన్మోహన్ రెడ్డి.ఎన్.సి.డి.సి. (నేషనల్ కోపరేటివ్ డెవలప్మెంట్ కార్పొరేషన్) నిధులను సద్వినియోగం చేసుకుని ఒక్క కి.మీ. తీర ప్రాంతం కూడా లేని తెలంగాణ రాష్ట్రం 978 కోట్లు ఖర్చు చేస్తే, అప్పటి అసమర్థ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఒక్క రూపాయి వినియోగించు కోలేకపోయారు. ఐదేళ్ల వైసీపీ ప్రభుత్వంలో మత్స్యకారులకు ఒక్క ప్రయోజనం (వల, తెప్ప, ఇంజన్, ఫైబర్ బోట్, మోపెడ్, ఐస్ బాక్స్, ఇన్సులేటెడ్ వ్యాన్, సైకిల్) చేకూరలేదు. లక్ష రూపాయల స్కీమ్ కూడా అమలు కాలేదు. రూ.69.50లు కడితే పది లక్షల రూపాయల ఇన్సూరెన్స్ వర్తించే కేంద్ర ప్రభుత్వ పథకానికి నాటి ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి నీరుగార్చారు. "ఫిష్ ఆంధ్ర" అంటూ ప్రచారం తప్పితే మత్సకార ప్రయోజనాల కోసం చేసింది ఏమీ లేదుజీవో నెంబర్ 217 రద్దు చేయాలని రాష్ట్ర వ్యాప్త ఉద్యమం జరిగితే, జీవో 217 అడ్డుపెట్టుకుని దోపిడీ చేశారే తప్ప రద్దు చేయలేదు, కూటమి ప్రభుత్వం అధికారంలోకి జీవో 217 రద్దు చేసి చెరువులను సొసైటీలకు అప్పగించాము. మత్స్యకార వేట నిషేధ సమయాన, అప్పట్లో కేవలం 30 కేజీల బియ్యంతో సరిపెట్టేవారు, 2014లో అధికారంలోకి వచ్చాక టీడీపీ ప్రభుత్వం 4000 ఇవ్వగా, 2019 మేనిఫెస్టో లో 10 వేలు ప్రకటించి, 2024 లో అధికారంలోకి వచ్చాక 250 కోట్లు నిధులు కేటాయించి 20 వేలు చొప్పున ఇస్తున్నాం. 1983 నుండి నేటి వరకు ఆరు రెసిడెన్షియల్ స్కూల్స్ మంజూరు చేశాం. ఫిషింగ్ హార్బర్ ను తెలుగుదేశం పార్టీ, నారా లోకేష్ లు ప్రవేటు సంస్థలకు కట్టబెడుతున్నారని వైసీపీ నేతలు దుష్ప్రచారం చేస్తున్నారు. సొంత ప్రయోజనాల కోసం తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం ఏనాడు తపన పడలేదు.జగన్ ప్రయోజనాల కోసం కృష్ణపట్నం నుండి ఓడరేవు(వాన్ పిక్) దాకా ఎవరూ రాకుండా, ఏ నిర్మాణం జరగకుండా, ఏ పోర్టుకు అనుమతులు రాకుండా ప్రపంచంలో ఎక్కడా లేని దుర్మార్గమైన జీవో ను ఇచ్చిన చరిత్ర వైఎస్ రాజశేఖర్ రెడ్డి ది.రామాయపట్నం, జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ ను తామే తెచ్చామని వైసీపీ నేతలు ప్రచారం చేసుకుంటున్నారు. 2014 ఆగస్టులోనే ముఖ్యమంత్రిగా చంద్రబాబు జువ్వలదిన్నెలో ఫిషింగ్ హార్బర్ ఏర్పాటు చేసేందుకు శ్రీకారం చుట్టారు. ఫిషింగ్ హార్బర్ ఏర్పడడానికి ప్రధాన కారణం సీఎం చంద్రబాబు, ఉప రాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడు ఇందులో వైసీపీ నేతలకు ఎలాంటి సంబంధం లేదు, వారు కేవలం టెండర్లు పిలుచుకునేందుకే పరిమితమ య్యారు. జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ కు 2019 మార్చి 7 న కేంద్రం అనుమతి ఇస్తే, 9న చంద్ర బాబు మంజూరు చేశారు, ముఖ్యమంత్రి హోదాలో జనవరి 11, 2019 లో చంద్రబాబు ఇక్కడ పర్యటించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల మధ్య విభేదాలు ఉన్నప్పటికీ నీతి ఆయోగ్ తో, కేంద్ర పెద్దలతో రాష్ట్ర ప్రభుత్వాన్ని సమన్వయపరిచి నెల్లూరు జిల్లాకు ఫిషింగ్ హార్బర్ తెచ్చేందుకు కృషి చేశారు ఉప రాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడు మత్స్యకారుల క్రీకులు, కాలువల గెడ్జింగ్ పనుల కోసం 18.46 కోట్ల రూపాయలను తెలుగుదేశం పార్టీ ప్రభుత్వ హయాంలో మంజూరు చేస్తే వైసీపీ ప్రభుత్వం కనీసం 18 రూపాయలను కూడా ఖర్చు చేయలేదు. ఈ ప్రాంతంలో కొత్త పోర్టు రాకుండా నాడు వైయస్ రాజశేఖర్ రెడ్డి అడ్డుకుంటే, 2012 సం.లో ముఖ్యమంత్రి అయిన నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి దుగ్గరాజు, రామాయపట్నం పోర్టులకు ప్రతిపాదనలు సిద్ధం చేసి కేంద్రానికి పంపారు. 2014-18 దాకా వైఎస్సార్ ఇచ్చిన జీవోలను రద్దు చేసి, కృష్ణపట్నం నుండి ఓడరేవు (వాన్ పిక్) వరకు రాసి ఇచ్చిన అనుమతులను స్వాధీనం చేసుకుని రామాయ పట్నం మంజూరు అయ్యేలా కృషి చేశారు చంద్రబాబు చంద్రబాబు ఇచ్చిన మత్స్యకారుల పథకాలను (వల,తెప్ప,బోటు,ఇళ్ళు) రద్దు చేసి, కేంద్రం మంజూరు చేసిన మత్స్యకార నిధులను దుర్వినియోగం చేసిన జగన్మోహన్ రెడ్డి కి జువ్వల దిన్నె కు వచ్చే అర్హత లేదు.సాగర్ డిఫెన్స్ సంస్థ కేంద్ర ప్రభుత్వం లోని కొన్ని శాఖలతో కలిసి నెలకొల్పబడుతున్న సంస్థ. కేవలం టెక్నాలజీ మాత్రమే ప్రైవేటు సంస్థలవి.భారతదేశ ప్రయోజనాలు, రక్షణ రంగ, నావికాదళం ప్రయోజనాలే లక్ష్యంగా ఏర్పాటు చేసిందే సాగర్ డిఫెన్స్ సంస్థ. దీనిని ప్రైవేట్ పరం చేస్తున్నారని నారా లోకేష్ పై కుట్ర పూరితంగా దుష్ప్రచారం చేస్తున్నారు.

విద్యార్థులు కష్టపడితే.. భవిష్యత్ బంగారమే

ఐజీ రాజకుమారి

కోట, మార్చి28ప్రభాతవార్త విద్యార్థులు కష్ట పడి చదివితే భవిష్యత్ బంగారమాయంగా మారుతుందని ఐజీ రాజకుమారి అన్నారు. కోట మండలం విద్యానగర్‌లోని నేదురుమల్లి సుబ్బరామిరెడ్డి కళాభవన్‌లో గూడలిలోని ఫొనిక్స్ స్కూల్ వార్షికోత్స వంకు శనివారం రాత్రి జరిగింది. ఈ కార్యక్రమంకు ఆమె ముఖ్యఅతిధిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో ఒక ప్రణాళిక ప్రకారం చదివితే అనుకున్న లక్ష్యంకు చేరుకొంటారని చెప్పారు.ఈకార్యక్రమంలో ఎంఇఒ మస్తానయ్య, తదితరులు .ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

కలువాయమ్మకు సారి సమర్పణ

కలువాయి మార్చి 28 ప్రభాతవార్త మండలకేంద్రమైన కలువాయిలో వెలసియున్న శ్రీలక్ష్మీ నరసింహస్వామి దేవస్థానం నందు వార్షిక బ్రహోత్స వాలలో భాగంగా గ్రామ శక్తి స్వరూపిణి శ్రీకలువాయమ్మ అమ్మవారికి ఆలయ వ్యవస్థాపకులు నరసయ్య స్వామి విజయలక్ష్మీ దంపతులు భక్త మండలి ఆద్వర్యంలో అమ్మవారికి సారీ సమర్పణ కార్యక్రమాన్ని శనివారం భక్తి శ్రద్దలతో నిర్వహించారు.ప్రతి సంవత్సరం లక్ష్మీనరసింహ స్వామి ఆలయం నందు నిర్వహించే బ్రహ్మోత్స వాలలో భాగంగా మొదటి సారిగా అమ్మవారికి సారీ సమర్పించడం ఆనవాయితీఅని ముందుగా అమ్మవారి ఆశీస్సులను తీసుకోవడం జరిగిందని నరసయ్యస్వామి తెలిపారు. నరసయ్య స్వామి ఇంటి నుండి సాంప్రదాయ బద్దంగా మంగళవాయిద్యాలతో అమ్మవారికి పూజా సామాగ్రిని తీసుకొని వచ్చి పూజలు నిర్వహించి దర్శించుకున్నారు.ఈకార్యక్రమంలో జడ్‌పిటిసి బులగాకుల అనీల్‌కుమార్‌రెడ్డి,నరసింహస్వామి ఆలయ ప్రధాన అర్చకులు బాను అజయ్‌స్వామి, మల్లిస్వామి, భక్త మండలి సభ్యులు పాల్గోన్నారు.

జిల్లా ఎస్పిని కలిసిన కావలి రూరల్ సిఐ



కావలి, మార్చి 28 ప్రభాతవార్త : కావలి రూరల్ సిఐగా శివశంకర్ శనివారం నూతన బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా జిల్లా ఎస్పి అజిత వేజెండ్లను మర్యాదపూర్వకంగా కలసి పూల మొక్కను అందజేశారు. కావలి రూరల్ సర్కిల్ పరిధిలోని బోగోలు, దగదర్తి అల్లూరు మండలాల్లో జరుగుతున్న పలు విషయాలను సున్నితంగా పరిశీలించాలని మత్స్య కార గ్రామాలలో కాపులతో తరచూ సమావేశాలు ఏర్పాటు చేసి వారిలో ఆత్మస్థైర్యాన్ని నింపాలని ఎస్పి సిఐ శివశంకర్‌కు తెలిపారు.

వన్‌టైమ్ సెటిల్‌మెంట్ సద్వినియోగం చేసుకోండి

సీతారామపురం మార్చి 29 ప్రభాతవార్త సొసైటీ ద్వారా రుణాలు పొందిన మొండి బకాయి దారులకు వన్‌టైమ్ సెటిల్‌మెంట్ అనేది ఒక మంచి అవకాశమని సొసైటీ అధ్యక్షులు సోమనబోయిన రాజశేఖర్ తెలిపారు శనివారం స్థానిక సొసైటీ కార్యాలయంలో రైతులతో సాధారణ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు 2014 సంవత్సరానికి ముందు రైతులు తీసుకున్న రుణాలను చెల్లించడంలో జాప్యం చేసిన రైతులకు వన్‌టైం సెటిల్‌మెంట్ ద్వారా రుణాలు చెల్లించే అవకాశంరాష్ట్ర ప్రభుత్వం అందించందని ఆయన తెలిపారు. సంవత్సరానికి 13 శాతం ఉన్న వడ్డీ రేటును ప్రభుత్వం మొండి బకాయిల రికవరీలో భాగంగా సరాసరిగా 6 శాతానికి కుదించిందని అన్నారు. సొసైటీ ద్వారా అతిత్వరలోనే షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణానికి చర్యలు చేపడతామన్నారు. సుమారు 80 మంది రైతులను మొండి బకాయి దారులుగా గుర్తించామన్నారు.ఈకార్యక్రమంలో రైతులు పాల్గోన్నారు.

సంగం గ్రంధాలయాన్ని తనిఖీ చేసిన

చైర్మన్ మేకపాటి శాంతకుమారి



సంగం మార్చి 28 ప్రభాతవార్త సంగం గ్రంధాలయాన్ని జిల్లా గ్రందాలయ ఛైర్మన్ మేకపాటి శాంతకుమారి ఆకస్మికంగా తనీఖి చేశారు. గ్రంధాలయ భవనాన్ని పరిశీలించి రికార్డులను తనీఖి చేశారు. గ్రంధాలయాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆమె లైబ్రరియన్‌కి సూచించారు. గ్రంధాలయ పునర్నిర్మాణానికి దాతలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. జిల్లాలో గ్రంధాలయాలకు రావల్సిన సెస్ బకాయిలు వసూళ్ళకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. మంత్రి నారా లోకేష్ సహకారంతో జిల్లాలో గ్రంధాలయాలల అభివృద్ధికి చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ఈకార్యక్రమంలో ఆమె వెంట తెలుగుదేశం నాయకులు బాణా శ్రీనివాసులురెడ్డి తదితరులున్నారు.

తమిళ జాలర్ల అక్రమ ప్రవేశాన్ని అరికట్టేందుకు చర్యలు

- నూతన హైస్పీడ్ బోటును వెంటనే కొనుగోలు చేయండి
- మత్స్యశాఖ అధికారులకు కలెక్టర్ హిమాన్షు శుక్ల దిశానిర్దేశం
- తక్షణమే నిధులు మంజూరు
- మరో బోటును అద్దెకు ఏర్పాటు చేయాలని సూచన
- నూతన బోటును మత్స్యకారులకే కేటాయించాలని ఆదేశం

నెల్లూరు కలెక్టరేట్, మార్చి 28, ప్రభాతవార్త జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ పరిధిలో మత్స్యకారుల భద్రత మరింత బలోపేతం చేయడానికి, తమిళ జాలర్లు ఆగడాలను అరికట్టేందుకు సముద్ర తీరంలో గస్తీని ముమ్మరం చేయాలని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల ఆదేశించారు. ఈ నేపథ్యంలో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన 450 హెచ్‌పి సామర్థ్యం గల హైస్పీడ్ బోటును తక్షణమే కొనుగోలు చేయాలని మత్స్యశాఖ అధికారులను దిశానిర్దేశం చేశారు. శనివారం ఉదయం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జరిగిన ప్రత్యేక సమావేశంలో మత్స్యశాఖ అధికారులు, తీరప్రాంతంలోని 9 మండలాల తహశీల్దార్లతో కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మత్స్యకారుల భద్రతకు ప్రభుత్వం పూర్తి స్థాయిలో కట్టుబడి ఉందని తెలిపారు. ప్రస్తుతం రెండు బోట్లు సముద్రంలో గస్తీ నిర్వహిస్తున్నాయని, వీటిని హై స్పీడ్ బోట్స్ గా అప్ గ్రేడ్ చేస్తామన్నారు. వీటికి అదనంగా రూ.1.20 నుండి రూ.1.50 కోట్ల అంచనా వ్యయంతో 450 హెచ్‌పి హైస్పీడ్ గల మరొక బోటు కొనుగోలు చేయాలని, అవసరమైన నిధులను తక్షణమే మంజూరు చేస్తామని తెలిపారు. బోటులో వీడియో రికార్డింగ్ సదుపాయం కలిగిన రెండు బైనాక్యూలర్లు, అధిక సామర్థ్యం గల తాడులు (రోప్స్), ఫైర్ ఎక్స్టింగ్విషర్లు, రెండు ఫ్లాష్ లైట్లు, రెండు మెడికల్ కిట్లు వంటి అవసరమైన అన్ని భద్రతా పరికరాలను వెంటనే కొనుగోలు చేయాలని ఆదేశించారు. ఖర్చు ఎంతైనా సరే అధునాతన సాంకేతికతతో కూడిన బోటును కొనుగోలు చేయాలని స్పష్టం చేశారు.నూతనంగా కొనుగోలు చేసే బోటును మత్స్యకారులకే కేటాయించి, దాని నిర్వహణ, ఆపరేషన్లను వారే చూసుకునేలా చేయాలని సూచించారు. ఈ హైస్పీడ్ బోటు ద్వారా సముద్రంలో వేగవంతమైన గస్తీ నిర్వహించడంతో తమిళనాడు జాలర్ల అక్రమ ప్రవేశాన్ని సమర్థవంతంగా అరికట్టవచ్చని పేర్కొన్నారు. దూరం నుంచే వారి కదలికలను బైనాక్యూలర్ల ద్వారా గుర్తించి, వీడియో రికార్డింగ్ చేయడం కూడా సాధ్యమవుతుందని తెలిపారు. ఈ బోటు మత్స్యకారుల భద్రతతో పాటు వారి జీవనోపాధికి కూడా ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. కొత్త హై స్పీడ్ బోట్ వచ్చేవరకు ఒక హై స్పీడ్ బోట్ ను అద్దెకు రెండు రోజులలోపు జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్‌లో అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.ఈ సమావేశంలో ఫిషరీస్ జాయింట్ డైరెక్టర్ డా. శాంతి, అసిస్టెంట్ డైరెక్టర్ చాంద్ బాషా, తీర ప్రాంత మండలాల తహశీల్దార్లు, తదితరులు పాల్గొన్నారు.

ఇంటి పన్నులు నూరుశాతం పూర్తి కావాలి



కోవూరు, మార్చి 28 పభాతవార్త : జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని మండలాల్లో పంచాయతీలు ఇంటి పన్నుల వసూళ్లపై ప్రత్యేక దృష్టి సారించి నూరుశాతం పూర్తిచేసేలా తగు చొరవ తీసుకోవాలని జిల్లా పరిషత్ సీఈవో శ్రీధర్‌రెడ్డి అన్నారు. కోవూరులోని మండల పరిషత్ కార్యాలయాన్ని శనివారం ఆయన ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ పంచాయతీ పరిధిలోని ప్రజలు కూడా సకాలంలో ఇంటి పన్నులు చెల్లించి పంచాయతీ అభివృద్ధికి సహకరించాలన్నార్డి ఈ కార్యమ్రంలో.ంపీడీవో శ్రీహరిరెడ సచివాలయ ఉద్యోగులు, తదితరులు ఉన్నారు.

కాకాణి ఆధ్వర్యంలో ధాన్యానికి మద్దతు ధర కోసం భారీ ధర్నా

నెల్లూరు కలెక్టరేట్, మార్చి 28, ప్రభాతవార్త నెల్లూరు జిల్లాలో వరి కోతలు మొదలై, రైతులకు దాన్యం చేతికొస్తున్న నేపథ్యంలో దాన్యానికి సరైన గిట్టుబాటు ధర లేక, దళారులు, వ్యాపారుల అక్రమాలకు గురై ఇబ్బందులు పడుతున్న రైతులకు అండగా నిలవాలని కోరుతూ మాజీ మంత్రి వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కాకాణి గోవర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో శాసనమండలి సభ్యులు పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, నెల్లూరు రూరల్ ఇంచార్జ్ ఆనం విజయకుమార్ రెడ్డి, జిల్లా రైతు విభాగం అధ్యక్షులు శివుని నర్సింహారెడ్డి, ఇతర ముఖ్య నాయకులతో కలిసి జిల్లా పౌరసరఫరాల శాఖ కార్యాలయం ఆవరణలో నిరసన తెలిపి, పౌరసరఫరాల శాఖ అధికారికి వినతిపత్రం అందజేశారు. పౌరసరఫరాల శాఖ జిల్లా కార్యాలయంకి భారీగా వచ్చిన రైతులు, రైతు సంఘం నాయకులు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు వినతి పత్రం అందించారు. నెల్లూరు జిల్లాలో వరి ధాన్యం కొనుగోళ్లలో జరుగుతున్న అన్యాయాలపై తీవ్ర స్థాయిలో మండిపడ్డ మాజీ మంత్రి కాకాణి రైతుల ప్రయోజనాలను కాపాడటం కోసం తక్షణమే అధికారులు స్పందించి, మద్దతు ధర అమలయ్యేలా చూడాలని, తరుగు పేరుతో జరుగుతున్న దోపిడీని అరికట్టాలని, రైతులకు మేలు చెయ్యాలని కోర్యారు రైతులకు వెంటనే అధికారులు గోను సంచులను అందించడంతోపాటు ధాన్యాన్ని తరలించేందుకు అవసరమైన లారీలను వెంటనే అందుబాటులో ఉంచాలని రైతుల ప్రయోజనాలను కాపాడటం కోసం తక్షణమే అధికారులు స్పందించి, మద్దతు ధర అమలయ్యేలా చూడాలి, తరుగు పేరుతో జరుగుతున్న దోపిడీని అరికట్టాలని కోరుతూ, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రైతులకు అన్ని విధాల అండగా ఉంటుందని తెలియజేస్తూ వారి పక్షాన నిలిచి పోరాడుతాం అని కాకాని తెలిపారు.

ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లు పరిశీలన

వింజమూరు, మార్చి 28, ప్రభాతవార్త రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఏప్రిల్ ఒకటో తేదీన వింజమూరు పర్యటన సందర్భంగా ఏర్పాట్లను శనివారం జిల్లా జాయింట్ కలెక్టర్ మొగిలి వెంకటేశ్వర్లు, ఎస్పీ అజిత వేజెండ్ల స్థానిక అధికారులతో కలిసి ఏర్పాట్లను పరిశీలించారు. మొదటగా హెలిప్యాడ్ పనులు ఎంత వరకు వచ్చాయో పరిశీలించారు. హెలిప్యాడ్ నిర్మాణం వద్ద నుండి ప్రజా వేదిక వరకు సీఎం ప్రయాణించే రోడ్డు మార్గాన్ని పరిశీలించారు. అలాగే పాతూరు చెరువు కట్ట సుందరీకరణ పనులను అలాగే చిల్డ్రన్స్ పార్కు పనులను పరిశీలించారు. చివరిగా బహిరంగ సభ ప్రజా వేదిక ఏర్పాట్లను పరిశీలించి తగిన సూచనలు, సలహాలు అందించారు. ముఖ్యంగా పార్కింగ్ సౌకర్యం వచ్చే ప్రజలకు అసౌకర్యం కలగకుండా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ఏ శాఖకు కేటాయించిన విధులను సక్రమంగా నిర్వహించాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు ఆర్డీవో పావని, కావలి ఆర్డీవో ఎలీషా కుమార్, తెలుగు గంగ ప్రాజెక్టు స్పెషల్ అధికారి వంశీకృష్ణ, నెల్లూరు నగర పాలక సంస్థ కమీషనర్ నందన్, జిల్లా పరిషత్ కార్యనిర్వహణ అధికారి శ్రీధర్‌రెడ్డి, వివో వసుమతి, డీఆర్‌డీ పీడీ నాగరాజు కుమారి, డ్వామా పీడీ గంగా భవాని, సర్వే రికార్డ్స్ ల్యాండ్ అధికారి నాగ శేఖర్, ఐటీడీఏ పీడీ శ్రీనివాస్, హార్టికల్చర్ అధికారి సుబ్బారెడ్డి, కలిగిరి వెంకట నారాయణ, స్థానిక ఎస్సై వీర ప్రతాప్, ఇతర శాఖ అధికారులతో పాటు స్థానిక ఎంపీడీవో కే.శ్రీనివాసరెడ్డి, డిప్యూటీ ఎంపీడీవో కే.రామారావు, స్థానిక తెలుగుదేశం మండల కన్వీనర్ గూడా నర్సారెడ్డి, సొసైటీ ఛైర్మన్ చల్లా వెంకటేశ్వర్లు యాదవ్, సీనియర్ నాయకులు వనిపెంట వెంకట సుబ్బారెడ్డి, పట్టణ అధ్యక్షులు గురజాల గోపి, మండల ప్రధాన కార్యదర్శి చల్లా శ్రీనివాసులు యాదవ్, నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

అజీజ్, సోమిరెడ్డిల ఆదర్శం

– 42వ డివిజన్ కార్పొరేటర్ అల్‌హాజ్ షేక్,కరీముల్లా

నెల్లూరు కార్పోరేషన్, మార్చి 28 ప్రభాతవార్త : నేడు కూటమి ప్రభుత్వ పాలనలో ఎందరో నేతలు ఆదర ్శంగా నిలుస్తున్నారని రాష్ట్ర వక్ఫ్‌బోర్డు ఛైర్మెన్ అబ్దుల్ అజీజ్, సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్ర మోహ న్‌రెడ్డిలను ఆదర్శంగా తీసుకొని, లబ్బైక్ హజ్ అండ్ ఉమ్రా టూర్స్ అండ్ ట్రావెల్స్ అధినేత్రి సయ్యద్ షబానా పర్వీన్ ముందుకు వచ్చి దర్గాలోని లంగం ్ఖానా నందు భక్తులకు అందించే అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో భాగస్వాములు అయ్యి సొంత నిధులతో 10 బియ్యం బస్తాలను నేడు అందించడం భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలను కొనసాగిస్తానని చెప్పడం నిజంగా సంతోషించదగ్గ విషయమని 42వ డివిజన్ కార్పొరేటర్ అల్‌హాజ్ షేక్ కరీముల్లా పేర్కొన్నారు. శనివారం దర్గాలో నిర్వహిస్తున్న లంగర్‌ఖానాలో సయ్యద్ షబానా పర్వీన్ తన సంపాదనలోని కొంతభాగంలో పేద ప్రజలకు సేవ చేయాలనే గొప్ప సంకల్పంతో నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలలో భాగంగా కసుమూరు దర్గాలో బియ్యం బస్తాలను అందించారు. దర్గా కమిటీ సభ్యులు ముందుగా దాతలకు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా దాతలు మాట్లాడుతూ సోమిరెడ్డి, అబ్దుల్ అజీజ్ ఇద్దరూ కూడా ఎప్పటికప్పుడు సమన్వయంతో దర్గాకు వచ్చే భక్తులకు నిత్యం అన్నదానం చేయడం సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో దర్గా ఈఓ షేక్ షరీఫ్ కేర్‌బేకర్ పఠాన్ అస్లాం అలీ, దర్గా టిడిపి నాయకులు హనీఫ్, అన్వర్, లగున్నాని వెంకయ్య, బుర్ర శీను, చిన్నబాబు, మాలాద్రి దర్గా కాంట్రాక్టర్ ముజాహిద్ తదితరులుపాల్గొన్నారు.

సంగం గ్రంథాలయాన్ని తనిఖీ చేసిన ఛైర్మన్ మేకపాటి శాంతకుమారి

సంగం మార్చి 28 ప్రభాతవార్త : సంగం గ్రంధాలయాన్ని జిల్లా గ్రందాలయ ఛైర్మన్ మేకపాటి శాంతకుమారి ఆకస్మికంగా తనిఖీ చేశారు. గ్రంధాలయ భవనాన్ని పరిశీలించి రికార్డులను తనిఖీ చేశారు. గ్రం ధాలయాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆమె లైబ్రేరియన్‌కి సూచించారు. గ్రంధాలయ పునర్ని ర్మా ణానికి దాతలు ముందుకు రావాలని పిలుపుని చ్చారు. జిల్లాలో గ్రంధాలయాలకు రావల్సిన సెస్ బకాయిలు వసూళ్ళకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. మంత్రి నారా లోకేష్ సహకారంతో జిల్లాలో గ్రంధాల యాలల అభివృద్ధికి చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ఈకార్యక్రమంలో ఆమె వెంట తెలుగుదేశం నాయకులు బాణా శ్రీనివాసులురెడ్డి తదితరులున్నారు.

విశ్రాంత ప్రధాన న్యాయమూర్తిని కలసిన న్యాయవాది సాయిప్రసాద్

కావలి, మార్చి 28 ప్రభాతవార్త : హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రానికి హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా పేనిచేసి విశిష్ట సేవలు అందించిన జస్టిస్ ఎం.నారాయణరావుని శనివారం పట్టణానికి చెందిన ప్రముఖ న్యాయవాది ఇసుకల సాయిప్రసాద్ మర్యాద పూర్వకంగా కలసి పుష్పగుచ్చాని అందజేవారు. ఈ సందర్భంగా న్యాయ వాది సాయిప్రసాద్ మాట్లాడుతూ గతలో ఉమ్మడి హైకోర్టులో నారాయణరావు న్యాయమూర్తిగా పనిచేశారని పదోన్నతిపై హిమాచల్ ప్రదేశ్‌లో ప్రధాన న్యాయ మూరితగా కొనసాగి పదవీవిరమణ చేయగవ జరిగిందన్నారు. అనంతరం జాతీయ బిసి ఛైర్మెన్‌గా సేవలు అందించారని తెలిపారు

వాయిదా పడ్డ జెడ్పీ సర్వ సభ్య సమావేశం

నెల్లూరు కలెక్టరేట్, మార్చి 28, ప్రభాతవార్త : కోరం లేకపోవడంతో జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం వాయిదా పడింది. పార్లమెంటు సమావేశాలు జరుగు తుండడం అమరావతికి సంబంధించి శాసనసభ ప్రత్యేక సమావేశం జరుగుతున్న నేపథ్యంలో శనివారం జరగా ల్సిన జిల్లా పరిషత్ సాధారణ సర్వసభ్య సమావేశం వాయిదా పడింది.ఆయా సమావేశాలు జరుగుతున్న నేప థ్యంలో ఎంపీలు,ఎమ్మెల్సీలు,ఎమ్మెల్యేలు హాజరు ్యే పరిస్థితి లేనందున ఉమ్మడి నెల్లూరు జిల్లాకు సంబంధించి 46 మండలాలు ఉండగా ఆయా మం డలాల జడ్పిటిసిలు, ఎంపీపీలు హాజరుకావలసిన ఈ సమావేశానికి కేవలం నలుగురు జడ్పీటీసీలు మాత్రమే హాజరయ్యారు. కోరం లేకపోవడంతో సమావేశాన్ని వాయిదా వేస్తున్నట్టు జెడ్పీ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ పేర్కొన్నారు.

అరుణమ్మను కలిసిన ఐటిడిఎపిఓ

నెల్లూరు కలెక్టరేట్, మార్చి 28, ప్రభాతవార్త : ఇటీవల బాధ్యతలు స్వీకరించిన నెల్లూరు ఐటీడీఏ పిఒ శ్రీనివాసరావు శనివారం నూతన జడ్పీ కార్యాలయంలో జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మను మర్యాద పూర్వకంగా కలిసారు. చైర్ పర్సన్‌కు పూల మొక్క అందజేసి అభినందనలు తెలియజేశారు.

హెచ్‌పి గ్యాస్ ఏజన్సీ తనిఖీ చేసిన తహసిల్దారు

బుచ్చి మార్చి 28 ప్రభాతవార్త : బుచ్చిరెడ్డిపాళెం హెచ్‌పి గ్యాస్ ఏజన్సీని తహసిల్దారు అంబటి వెంకటేశ్వర్లు పరిశీలిం చారు. మేనేజర్ జనార్దన్‌తో వివరాలు అడిగి తెలుసుకున్నారు. వినియోగదారులు ఎవ్వరు ఓటిపి చెప్పవద్దు గ్యాస్ సిలిండర్ దించిన తరువాతే ఓటిపి చెప్పాలని సూచించారు. బుచ్చి హె చ్‌పి గ్యాస్ ఏజన్సీ పరిధిలో 16 వేల మంది వినియోగ దారులు ఉన్నట్లు మేనేజర్ తెలిపారు. గ్యాస్ ఏజన్సీని నుండి డెలివిరి అయిన తరువాత అర్బన్‌లో అయితే 25 రోజులకి, రూరల్‌లో అయితే 45 రోజులకి బుక్ చేయాలని సూచించారు. ప్రస్తుతం ఇరాన్ ,అమెరికా యుద్ధం నేపద్యంలో గ్యాస్ కొరత ఏర్పడింది.ప్రజలు కూడా గ్యాస్ ను పొదుపుగా వాడుకోవాలని సూచించారు.ఈకార్యక్రమంలో విఆర్ఓ కళ్యాణి సిబ్బంది ఉన్నారు.

స్వర్ణాంధ్ర- స్వచ్ఛాంధ్రలో ప్రతి ఒక్కరు కృషి చేయాలి

సీతారామపురం మార్చి 28 ప్రభాతవార్త

సమాజంలోని ప్రతి ఒక్కరు మనిషిలోని చెడు ఆలోచనలను గాక చుట్టు ఉన్న చెడు వ్యర్థాల ను సైతం తొలగించి మానవ సురక్షితమైన మనుగడకు దోహదపడాలని ఎంపిడిఓ వై శివప్రసాద్‌రావు తెలిపారు. నెలలో ప్రతి మూ డవ శనివారం నిర్వహించే స్వర్ణాంధ్ర స్వ చ్ఛాంధ్ర కార్యక్రమాన్ని టిడిపి మండల కన్వీనర్ చింతల శ్రీనివాసులు ఆద్వర్యంలో నిర్వహించారు. ముందుగా స్వర్ణాంధ్ర స్వచ్ఛంద్ర ప్రతిజ్ఞ చూ శారు ఈకార్యక్రమంలో మండల టిడిపి యూత్ అధ్యక్షులు పసుపులేటి వికాస్‌బాబు, పంచాయితీ కార్యదర్శి పిడుగు రవీంద్ర,వార్డు మెంబర్ బండి రవికుమార్‌తదితరులు పాల్గొన్నారు.

రఘురాములు సేవా కార్యక్రమాలకు పురస్కారాలు

సీతారామపురం మార్చి 28 ప్రభాతవార్త

సీతారామపురం లోని మారంరెడ్డిపల్లి పిఏసి ఎస్ డైరక్టర్ పినుబడి .రఘురామాలు చేస్తు న్న సేవా కార్యక్రమానలు గుర్తించిన స్వ చ్ఛంధ సంస్ధల ద్వారా ఇటీవల జాతీయ మా తృబాషా దినోత్సవం సందర్బంగా తిరుపతి జిల్లా గూడూరులో మాతృబాషా సేవా పుర స్కారం అదే విధంగా ఉగాదిరోజున హైదరా బాద్‌లో జాతీయ ఉగాది పురస్కారాలను అందుకున్నారు. అందుకుగాను సొసైటీ తరపున శనివారం పెను బడి రఘురాములును సొసైటీ చైర్మన్ సోమనబోయిన రాజశేఖర్ సొసైటీ సిఇఒ సంతకాలు శ్రీనును శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతు రఘురాంలు నిరుపేద కుటుంబంలో పుట్టి గ్రామగ్రామనతిరుగుతు ఐస్ అమ్ముకుంటు తన సంపాదనలో కొంత భాగాన్ని పేదలకు పంచి పెడుతు పలు సేవా కార్యక్రమాలు చేయడం గొప్ప విషయమన్నారు. ఈకార్యక్రమంలో టిడిపి నాయకులు ఎడమ ప్రవీణ్‌కుమార్,సాగునీటి సంఘం చైర్మన్ నీలి రత్తయ్య, రైతులు పాల్గొన్నారు.

బిజెపి నేత కోప్పోలు మస్తానయ్య మృతికి నేతల సంతాపం

బుచ్చి మార్చి 28 ప్రభాతవార్త జ్యేష్ఠ స్వయం సేవక్‌గా,భారతీయ జనతాపార్టీ సీనియర్ నాయకులు కోప్పోలు మస్తానయ్య (బండి మస్తానయ్య) బుచ్చిరెడ్డిపాళెంలోని వారి స్వగృహం నందు మృతి చెందారు. ఆయన మృతి విషయం తెలుసుకోని బిజెపి జిల్లా అధ్యక్షులు ఎస్.వంశీదర్‌రెడ్డి, రాష్ట్ర ఓబిసిమోర్చ ప్రధాన కార్యదర్శి గడ్డం విజయ్‌కుమార్, బుచ్చిరెడ్డిపాళెం అర్బన్‌లోని పెద్దూరులోనిని ఆయన స్వగృహానికి వచ్చిన మస్తానయ్య పార్ధివదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈకార్యక్రమంలో స్దానిక బిజెపి నాయకులున్నారు.

30న మంత్రి నాదెండ్ల మనోహర్ జిల్లా పర్యటన

నెల్లూరు కలెక్టరేట్, మార్చి 28, ప్రభాతవార్త : రాష్ట్ర సివిల్ సప్లై మంత్రి నాదెండ్ల మనోహర్ ఈ నెల 30న (సోమవారం) నెల్లూరు జిల్లాలో పర్యటించనున్నారని మంత్రి కార్యాలయం శనివారం విడుదల చేసిన ప్రకటనలో వెల్లడించింది. జిల్లాలో జరుగుతున్న ధాన్యం సేకరణ ప్రక్రియను ఆయన సమీక్షించనున్నారు. జిల్లాలో ఉత్పత్తి అవుతున్న ఫైన్ వెరైటీ ధాన్యాన్ని ఫైన్ రైస్‌గా వినియోగించి, పాఠశాల విద్యార్థులు మరియు హాస్టల్ విద్యార్థులకు పౌష్టికాహారాన్ని అందించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని తెలిపారు. ఈ నేపథ్యంలో ధాన్యం సేకరణలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి, అవసరమైన సూచనలు అధికారులకు అందించనున్నారు.

డీజే కార్యక్రమంలో తోపులాట.. కత్తిపోట్లకు దారి

తోటపల్లి గూడూరు, మార్చి 28, ప్రభాతవార్త: మండలంలోని పేదూరు గ్రామంలో శ్రీరామ నవమి సందర్భంగా నిర్వహించిన డీజే కార్యక్రమం ఉద్రిక్తతలకు దారితీసింది. కార్యక్రమం సమయంలో జరిగిన తోపులాట క్రమంగా ఘర్షణగా మారి కత్తిపోట్లకు దారి తీసింది. అందిన సమాచారం మేరకు, నరుకూరు గ్రామానికి చెందిన ప్రసన్న కుమార్ (23)పై పేదూరు గ్రామానికి చెందిన ఇద్దరు అన్నదమ్ములు కత్తితో దాడి చేసినట్లు తెలిసింది. ఈ దాడిలో ప్రసన్న కుమార్ ముఖంపై గాయాలు కావడంతో అతడిని వెంటనే నెల్లూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించి చికిత్స అందిస్తున్నారు. ఈ ఘటనపై బాధితుడి ఫిర్యాదు మేరకు పోలీసు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. గ్రామాల్లో అనుమతులు లేకుండా డీజే కార్యక్రమాలు నిర్వహించడం వల్ల ఇటువంటి సంఘటనలు జరుగుతున్నాయని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు జోక్యం చేసుకుని తగిన చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు యువతకు సూచిస్తూ, చిన్న చిన్న వివాదాలు హింసకు దారి తీయకుండా సంయమనం పాటించాలని తెలిపారు. శాంతి, సౌహార్దాలను కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని గుర్తు చేశారు.

అలరించిన చిన్నారుల నృత్యాలు

కోట,మార్చి 28ప్రభాతవార్త : పంచాయతీ పరిధిలోని శ్యామ్‌సు ందరపురంలో గత రెండు రోజులగా శ్రీరామనవమి పండగను పురస్క రంచుకుని ఆలయ కమిటి నిర్వాహాకులు వివిధ సాంస్కృతి కార్యక్ర మాలను నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా రెండురోజు శనివారం రాత్రి వేదిక వద్ద చిన్నారులు పలు నృత్యాలు చేస్తూ అందరిని అలరి ంచారు.వివిధ వేషధారణల్లో నృత్యాలు భక్తులను ఆకట్టుకున్నాయి. ఆదివారం భక్తులు సముద్రం స్నానంకు వేళ్తారని కమిటి నిర్వాహాకులు తెలిపారు.ఆలయ కమిటి సభ్యులు వెంకటేశ్వర్లు, నందమోహన్, రామూర్తి, కృష్ణ,మధు, బాలజీ, సేన, తదితరులు పాల్గొన్నారు.

వరి ధాన్యపు కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

వింజమూరు, మార్చి 28, ప్రభాతవార్త : వింజమూరు మండల రైతులు వరి ధాన్యం కేంద్రాలను సద్వినియోగపరుచుకోవాలని సహకార సంఘం(సొసైటీ) అధ్యక్షులు చల్లా వెంకటేశ్వర్లు యాదవ్ కోరారు. వింజమూరు సహకార సంఘం తరుపున రైతు సేవ కొనుగోలు కేంద్రాల వివరాలు వింజమూరు సహకార సంఘం పరిధిలో మొత్తం 4 రైతు సేవా కేంద్రాల ద్వారా కొనుగోలు పక్రియను ప్రారంభించారు. ఊటుకూరు, కాటేపల్లి, శంఖవరం, గుండ ్మడగల. ధాన్యం ధరలు(పుట్టికి) ప్రభుత్వ నిబంధనల ప్రకారం నిర్ణయించిన ధరలు ఈ విధంగా ఉన్నాయి. గ్రేడ్ ఏ రకం రూ.20,306.50, కామన్ రకం రూ.20,136.50. మండలంలోని వరి సాగు చేసిన రైతులు దళారులును నమ్మి మోసపోకుండా, నేరుగా ఈ రైతు సేవా కేంద్రాలకు తమ ధాన్యాన్ని తీసుకువచ్చి మద్దతు ధర పొందాలని వెంకటేశ్వర్లు యాదవ్ సూచించారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా లబ్ది పొందాలని ఆయన కోరారు.

బాధిత విద్యార్థిని కుటుంబానికి ఉపాధ్యాయుల అండ

వింజమూరు, మార్చి 28, ప్రభాతవార్త : మార్కాపురం సమీపంలో జరిగిన బస్సు ప్రమాదంలో కలిగిరి మండ ్లం నాగసముద్రం పంచాయతీ పరిధిలోని బొమ్మ రా చెఱువు బీసీ కాలనీకి చెందిన ఆత్మకూర్ చిన్నయ్య మృతి చెందారు. ఆయనకు ఐదుగురు కుమార్తెలు ఉన్నారు. మృతుడి కుమార్తె రేష్మ వింజమూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతోంది. కుటు ంబ పెద్దను కోల్పోవడంతో ఆ కుటుంబం తీవ్ర ఇబ్బం దుల్లో పడింది. విద్యార్థిని పరిస్థితిని, ఆ కుటుంబం పడుతున్న వేదనను గమనించిన ఉపాధ్యాయులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చారు. ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు అందరూ కలిసి సేకరించిన రూ. 41వేలు నగదును శనివారం రేష్మ నివాసానికి వెళ్లి ఆమె కుటుంబ సభ్యులకు అందజేశారు. ఆపద సమయంలో ఆర్ధికంగా ఆదుకోవడమే కాకుండా, విద్యార్థినీ చదువుకు ఆటంకం కలగకుండా ధైర్యం చెప్పారు. మృతుడి కుటుంబానికి ఉపాధ్యాయులు చేసిన ఈ సాయం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

దారి వివాదంలో తల్లి కుమారులపై పెట్రోల్ దాడి

రాపూరు, మార్చి 28, ప్రభాతవార్త : మండల కేంద్రమైన రాపూరులోని కడియాలపాళెంలో ఒక దారి విషయమై తలెత్తిన వివాదంలో తల్లి కొడుకులపై పెట్రోల్‌తో దాడి చేసిన సంఘటన శనివారం జరిగింది. భాదితుల కథనం మేరకు కడియాల పాళెంలో భాదితులు షేక్ కడియాల షాహిద్, ఆమె తల్లి షేక్ కడియాల నసీమాలు తమ నివాసాలకు వెళ్లే దారిని వేరోకరు ఆక్రమిస్తున్నారంటూ పిర్యాధు చేయడంతో పాటు ఈ విషయమై న్యాయస్ధానాన్ని అశ్రయించారు. ఈ క్రమంలో కడియాళపాలెంకు చెందిన ఛాన్ బాషా శనివారం సాయంత్రం పెట్రోల్ బాటిల్‌లో తీసుకోని వచ్చి తన కుమరుడు అయిన షాహీద్‌పై పోసి తగులబెట్టే ప్రయత్నం చేయడంతో తన కుమారుడు పరిగెత్తుకుంటూ వచ్చి ఇంట్లోకి రావడంతో వెనకనే వచ్చిన నిందితుడు తన కుమారునిపై పెట్రోల్ ఎందుకు పోస్తున్నావు అని ప్రశ్నించిన తనపై కూడా పెట్రోల్ పోసినట్లు చెప్పారు. దీంతో తాము పరుగున ఇంటిలోకి వెళ్లి తలుపులు వేసుకున్నామన్నారు. తాము ఇంటిలోకి వెల్లకుంటే తమను కాల్చివేచేవాడని వారు ఆరోపిస్తున్నారు. ఈ మేరకు వారు నిందితుడు చాన్‌భాషా, అతనికి సహకరిస్తున్న అహ్మద్,లై పోలీస్ స్టేషన్‌లో పిర్యాధు చేశారు. ఈ మేరకు పోలీసులు ఘటనా స్ధలానికి చేరుకోని విచారణ నిర్వహించారు.

హోటళ్లపై విజిలెన్స్ దాడులు...సిలిండర్ల స్వాధీనం

కొడవలూరు, మార్చి 28 (ప్రభాత వార్త): మండలంలోని నార్త్ రాజుపాలెం గ్రామంలో హోటళ్లపై విజిలెన్స్ అధికా రులు అకస్మాత్తుగా దాడులు నిర్వహించారు. ఈ తని ఖీలలో పలు హోటళ్లలో వాణిజ్య అవసరాలకు అనధి కారికంగా వినియోగిస్తున్న డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్లను గుర్తించి స్వాధీనం చేసుకున్నారు.విజిలెన్స్ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం, గృహ వినియోగానికి మాత్ర ్మే కేటాయించిన గ్యాస్ సిలిండర్లను వ్యాపార ప్రయో జనాలకు ఉపయోగించడం చట్ట విరుద్ధమని స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో నార్త్ రాజుపాలెం ప్రాంతంలోని హోటళ్లపై ప్రత్యేక దృష్టి సారించి తనిఖీలు చేపట్టినట్లు వెల్లడించారు.దాడుల సమయంలో కొన్ని హోటళ్లలో నిబంధనలకు విరుద్ధంగా గ్యాస్ సిలిండర్లు నిల్వ ఉంచి వినియోగిస్తున్నట్లు బయటపడింది.ఇకపై ఇటువంటి అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని విజిలెన్స్ అధికారులు హెచ్చరించారు.

కొండూరు సుధాకర్‌రెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మంత్రి నల్లపరెడ్డి

ఇందుకూరుపేట, మార్చి 28, ప్రభాతవార్త ఇందుకూరుపేట మండలం గంగపట్నం గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కొండూరు సుధాకర్‌రెడ్డి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో నేడు గంగపట్నం గ్రామంలోని వారి స్వగృహానికి వెళ్లి స్వర్గీయ సుధాకర్‌రెడ్డి చిత్ర పటానికి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను మాజీ మంత్రి, వైసీపీ రాష్ట్ర పీఏసీ సభ్యులు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి పరామర్శించి ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో నాయకులు మావులూరు శ్రీనివాసులురెడ్డి, గొల్లపల్లి విజయ కుమార్, బట్టేపాటి నరేంద్ర రెడ్డి, కొండూరు కృష్ణారెడ్డి, చిరమణ గోపాల్‌రెడ్డి, పంబాల జనార్ధన్‌రెడ్డి, దండిగుంట ఫణి నాయుడు, సిగినం సుబ్రహ్మణ్యం, శరత్ పాల్గొన్నారు.

కోటలో తమిళనాడు పోలీసులు

కోట, మార్చి 28 ప్రభాతవార్త తమిళనాడులోని నేన్నూరు కు చెందిన పోలీసులు శనివారం కోట పోలీస్ స్టేషన్‌కు వచ్చారు. నేన్నూరుకు చెందిన ప్రేమకుమార్ అనే వ్యక్తి గత ఐదు నెలల క్రితం కృష్ణపట్నం పోర్టుకు వచ్చి చేపల కొనుగోలు చేసుకుని విక్రయించేవాడు. ఆ క్రమంలో ఇంటి నుంచి వచ్చి సూమారు ఐదు నెలలు కావండతో ప్రేమ్ కుమార్ ఇంటికి చేరకపోవడంతో కుటంభ సభ్యులు నేన్నూరులోని పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేశారు. ఆమేరకు నేన్నూరు సిఐ విజయ్‌కుమార్, తన సిబ్బందితో వచ్చి ఇక్కడ పోలీసులతో మాట్లాడి వేళ్లారు.

కోనలో పెంచలస్వామి నిత్య అన్నదానానికి రూ.70 వేల విరాళం

రావూరు, మార్చి 28, ప్రభాత వార్త: ప్రముఖపుణ్య క్షేత్రమైన పెంచలకోనలోని శ్రీ పెనుశిల లక్ష్మీ నృసింహ స్వామి వారి నిత్య అన్నదాన పథకానికి శని వారం స్వామి వారి భక్తులు రూ. 70 వేలను విరా ళంగా దేవస్థానం సిబ్బందికి అందజేసారు. నెల్లూరు జిల్లాకు చెందిన కీ.శే.కైపు పెంచల రెడ్డి, ధర్మపత్ని పెంచలమ్మల జ్ఞాపకార్ధం వారి వారసులు సాయి ప్రణయ్ రెడ్డి ఈ విరాళాన్ని దేవస్థానం సిబ్బందికి అందజేశారు. స్వామి వారి అన్నదానానికి విరాళం ఆందజేసిన దాతలకు స్వామి వారి ప్రత్యేక దర్శనంతో పాటు, స్వామి వారి శేషవస్త్రం, చిత్రపఠం, తీర్ధ ప్రసాదాలను సిబ్బంది అందజేశారు. ఈ కార్యక్రమంలో దాత కుటుంబ సభ్యులతో పాటు, దేవస్థానం సిబ్బంది పులగల నరసింహ, వెంకట సుబ్బయ్య, హరీష్, పెంచల స్వామి తదితరులున్నారు.

నేడు రాపూరు మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం

పదవీ విరమణ చేస్తున్న సర్పంచ్‌లకు సన్మానం

రాపూరు, మార్చి 28, ప్రభాతవార్త : రాపూరు మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం ఆదివారం నిర్వహించనున్నట్లు యంపీడీఓ మారెళ్ళ భవాని తెలిపారు. మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు కుమ్మరిగుంట ప్రసన్న అధ్యక్షతన నిర్వహించనున్న ఈ సమావేశంలో పలు అంశాలపై సమీక్ష నిర్వహించనున్నట్లు తెలిపారు. దీంతో పాటు ఏప్రిల్ నెల 2వ తేది మండలంలోని 21 పంచాయితీల సర్పంచ్‌ల పదవీ కాలం ముగుస్తున్న నేపధ్యంలో వారికి మండల ప్రజా పరిషత్ ఆధ్వ ర్యంలో విడ్కోలు పలుకుతూ వారికి సన్మానం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశానికి మండలం లోని అన్ని పంచాయితీల సర్పంచ్‌లు, యంపీటీసీలు, అధికారులు తప్పక హాజరు కావాలని ఆమె కోరారు.

నేడు తెలుగుదేశం పార్టీ 44వ అవిర్భావ దినోత్సవ వేడుకలు

రాపూరు, మార్చి 28, ప్రభాతవార్త : మండల కేంద్రమైన రాపూరుతో పాటు, మండలంలోని అన్ని పంచాయితీలలో ఆదివారం తెలుగుదేశం పార్టీ 44వ అవి ర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించనున్నట్లు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు చెన్ను అశోక్ రెడ్డి తెలిపారు. మండల కేంద్రమైన రాపూరులోని గ్రంథాలయం ముందు బాగంలో వున్న పార్టీ స్థూపం వద్ద తెలుగుదేశం పార్టీ జెం డాను ఎగురవేసి సంబరాలను వెంకటగిరి ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ ఆదేశాల మేరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. అలాగే 21 పంచాయితీలలో ఆయా గ్రా మాల టిడిపి నాయకులు పార్టీ జెండాలను ఎగురవేసి ఆవిర్భావ దినోత్సవ వేడు కలను పెద్ద ఎత్తున నిర్వహించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ వేడుకలలో మండల పార్టీ నాయకులు, క్లస్టర్ ఇన్‌చార్జ్‌లు, బూత్ కమిటీ నాయకులు, పార్లమెంట్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు నాయకులు, పెద్ద ఎత్తున పాల్గోని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

నృసింహుని సన్నిధిలో మాజీ జడ్‌పీ ఛైర్మన్ బొమ్మిరెడ్డి రాఘువేంద్ర రెడ్డి

రాపూరు, మార్చి 28, ప్రభాతవార్త : ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోనలోని శ్రీ పెనుశిల లక్ష్మీనృసింహ స్వామి వారిని శనివారం ఉమ్మడి నెల్లూరు జిల్లా ప్రజా పరిషత్ మాజీ ఛైర్మన్ బొమ్మిరెడ్డి రాఘువేంద్ర రెడ్డి దర్శించుకోని పూజలు నిర్వహించారు. కోనకు వచ్చిన మాజీ జడ్‌పీ ఛైర్మన్‌కు ఆలయ అధికారులు సాధరంగా స్వాగతం పలికి, శ్రీ పెనుశిల లక్ష్మీ నృసింహ స్వామి, శ్రీ అదిలక్ష్మీ అమ్మవారు, శ్రీ అంజనేయ స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం స్వామి వారి ఆస్థాన మండపంలో వేదపండితులు ఆయనకు వేదమంత్రాలతో అశీర్వచనాలు అందజేసి, స్వామి వారి తీర్ధ ప్రసాదాలు అందజేశారు. ఈయన వెంట దేవస్థానం ఉప కమీషనర్ పోరెడ్డి శ్రీనివాసుల రెడ్డి, కలువాయి జడ్‌పీటీసి బులగాకుల అనీల్ కుమార్ రెడ్డి, రాపూరు సోసైటీ మాజీ ఛైర్మన్ బత్తిన వెంకట క్రిష్టా రెడ్డి, నాయకులు బండి పెంచల నరసా రెడ్డి తదితరులున్నారు.

నెల్లూరులో ఘనంగా "వైయస్సార్ టి యు సి" ఆవిర్భావ దినోత్సవం

నెల్లూరు, మార్చి 28, ప్రభాతవార్త-వైద్యం జిల్లా వైఎ స్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో వైఎస్సార్ టీయూ సీ విభాగం జిల్లా అధ్యక్షుడు పి.జయకు మార్ రెడ్డి ఆధ్వర్యంలో 14 వ వైఎస్సార్ ట్రేడ్ యూనియన్ కాం గ్రెస్ (YSRTUC) ఆవిర్భావ దినోత్సవం వేడుకలు ఘ నంగా నిర్వహించారు, శాసన మండలి సభ్యులు పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి , నెల్లూరు రూరల్ ఇంచార్జ్ ఆనం విజయకుమార్ రెడ్డి , ట్రేడ్ యూనియన్ నాయకులు, వైఎస్ఆర్ సీపీ ముఖ్య నాయకులు , కార్యకర్తలతో కలిసి పాల్గొని పార్టీ జెం డాను ఆవిష్కరించిన మాజీ మంత్రివర్యులు ఉమ్మడి నెల్లూరు జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్య క్షులు కాకాణి గోవర్ధన్ రెడ్డి మహానేత వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి ఘనంగా నివాళులర్పించిన నేతలు వైఎస్సార్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ (YSRTUC) ఆవిర్భావ దినో త్సవం సందర్భంగా భారీ కేక్ కట్ చేసి, కార్మిక లోకానికి శుభాకాంక్షలు తెలియజేసిన నాయకులు చంద్ర బాబు, లోకేశ్‌లకు దమ్ముంటే ఉద్యోగాల జాబితా ప్రకటించాలని డిమాండ్ చేసిన కాకాణి రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నిరుద్యోగులను, కార్మికులను దారుణంగా వంచిస్తుందని మండి పడిన కాకాణి కూటమి ప్రభుత్వం నిరుద్యోగులకు మొండిచేయి చూపించి, మోసం చేస్తుందని ఎద్దేవా చేసిన కాకాణి ఎన్నికల ముందు మెగా డీఎస్సీపై మొదటి సంతకం అని చెప్పిన చంద్రబాబు, అధికారంలోకి వచ్చిన తరువాత మొదటి సంతకం చేసి, చాలా రోజుల పాటు వాయిదా వేయడం, చంద్రబాబు మొదటి సంతకానికి విలువ లేకుండా పోవడమే చంద్రబాబు, లోకేశ్‌లకు నిజంగా చిత్తశుద్ధి ఉంటే.. కూటమి ప్రభు త్వం వచ్చినప్పటి నుండి ఏ సచివాలయ పరిధిలో, ఎంతమందికి ఉద్యోగాలిచ్చారో జాబితాను ధైర్యంగా ప్రకటించగలరా రాష్ట్రానికి పరిశ్రమలు తెస్తున్నామని ప్రచారం చేసుకుంటున్న కూటమి ప్రభుత్వం, వాస్త వానికి పరిశ్రమల పేరుతో ప్రభుత్వ భూములను కారుచౌకగా (99 పైసలకే) తమ అనుయాయులు కట్టబ ెడుతూ దోపిడీకి ప్రయత్నిస్తుంది మేము పరిశ్రమలకు వ్యతిరేకం కాదు, కానీ పరిశ్రమల పేరిట మీరు చేస్తున్న దోపిడీకి, ప్రచార ఆర్భాటాలకు మాత్రమే వ్యతిరేకంగత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి గారి ప్రభుత్వంలో కా ర్మికుల భద్రతకు, సంక్షేమానికి పెద్దపీట వేశారు కార్మికులకు ఏదైనా ప్రమాదం జరిగినప్పుడు తక్షణమే స్పందించి అండగా నిలిచే సంప్రదాయం జగన్ గారిది, ప్రస్తుత కూటమి ప్రభుత్వంలో కార్మికుల భద్రత గా లిలో కలిసిపోయింది ఎన్నికలకు ముందు ఒక మాట చెప్పి, అధికారంలోకి వచ్చాక అన్ని వర్గాల ప్రజలతో పాటు కార్మిక వర్గాన్ని కూడా చంద్రబాబు మోసం చేశాడు విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు" అని గతంలో నినదించిన చంద్రబాబు, ఇప్పుడు అధికారంలోకి వచ్చాక కార్మికుల పట్ల అగౌరవంగా మాట్లాడుతున్నాడు రాష్ట్రంలోని యూనిట్లు ఒక్కొక్కటిగా మూతపడుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదు, కార్మికుల భద్రత గాలిలో కలిసిపోతుంది వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పాలనలో కార్మికుల సంక్షేమానికి ప్రాధాన్యత ఉండేది ఏదైనా ప్రమాదం జరిగి నప్పుడు వెంటనే స్పందించి, సమీక్షలు నిర్వహించి, బాధితులకు అండగా నిలి చేవారు ప్రస్తుత కూటమి ప్రభుత్వంలో సమీక్షలు గానీ, కార్మికుల భద్రత పట్ల శ్రద్ధ గానీ లేదు రాష్ట్రంలో జాబ్ మేళాల పేరుతో నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించకుండా, ప్రభుత్వం నాటకాలు ఆడుతోంది , కంపెనీల వారీగా ఎక్కడెక్కడ ఎంతమందికి ఉద్యోగాలిచ్చారో జాబితా బయటపెట్టాలని డిమాండ్ చేస్తున్నాం అధికారంలో ఉన్నా లేకపోయినా, కార్మికుల పక్షాన నిలబడతాం ఏ కార్మికుడికి అన్యాయం జరిగినా ఉపేక్షి ం చం, అండగా నిలుస్తాం వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి నాయకత్వంలో జిల్లాలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్మికుల కోరికల సాధన కోసం, వారి కష్టాలు తీర్చడం కోసం ముందుంటాం

పక్షవాతంతో వీఆర్ఏ మృతి

– మానవత్వం చాటుకున్న టీడీపీ నేత దువ్వూరు మధుసూదన్‌రెడ్డి



ఇందుకూరుపేట, మార్చి 28, ప్రభాతవార్త : ఇందుకూరుపేట మండల పరిధిలోని నిడుము సలి గ్రామంలో విషాధ ఛాయలు అలు ముకున్నాయి. గ్రామంలో విలేజ్ రెవె న్యూ అసిస్టెంట్ (వీఆర్ఏ) గా సు దీర్ఘకాలం సేవలందించిన సుర పాక యోహాను శనివారం కన్ను మూశా రు. గత కొంత కాలంగా పక్షవా తం తో బాధపడుతున్న ఆయన, ఆరోగ్యం క్షీణించడంతో తుదిశ్వాస విడి చారు. నిరుపేద కుటుంబానికి చెందిన యో హాను మరణంతో ఆ గ్రామంలోని రెవెన్యూ సిబ్బంది, గ్రామస్తులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. అందుబాటులో లేకున్నా.. అండగా నిలిచిన నేత యోహాను మృతి విషయం తెలుసుకున్న తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు దువ్వూరు మధుసూదన్‌రెడ్డి, తాను వ్యక్తిగత పనుల నిమిత్తం వేరే ప్రాంతంలో ఉండి అందుబాటులో లేప్పటికి, తక్షణమే స్పందించారు. నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి సూచనల మేరకు కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి స్ఫూర్తితో బాధితుడి కుటుంబాన్ని ఆదుకోవాలని నిర్ణయించుకున్నారు. యోహాను అంతిమ సంస్కారాలకు నిధుల కొరత ఏర్పడకూడదనే ఉద్దేశంతో, మధుసూదన్‌రెడ్డి తన సొంత నిధులు రూ.5000లను గ్రామస్తుల ద్వారా బాధితుడి కుటుంబానికి పంపించారు. తాను స్వయంగా రాలేకపోయినా, పార్టీ కార్యకర్తలు, స్థానిక గ్రామస్తుల సమక్షంలో ఈ ఆర్థిక సాయాన్ని అందజేసి తన మానవత్వాన్ని చాటుకున్నారు. ఒక ప్రభుత్వ ఉద్యోగిగా గ్రామానికి సేవలందించిన వ్యక్తి కుటుంబానికి అండగా నిలవడం తమ బాధ్యతని ఆయన తెలియజేశారు.

రాజనేని రామానాయుడు చారిటబుల్ ట్రస్ట్‌చే చలివేంద్రాలు ఏర్పాటు

చిల్లకూరు, మార్చి 28, ప్రభాతవార్త : మండల కేంద్రంలోని వరగలి క్రాస్ రోడ్డు, పోలీస్ స్టేషన్, గూడూరు పట్టణంలోని పాత బస్టాండు వంటి ప్రధాన సెంటర్లు వద్ద శనివారం రాజనేని రామానాయుడు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆ ట్రస్ట్ వ్యవస్థాపక అధినేత రాజనేని శ్రీనివాసులు నాయుడు దాతృత్వంతో మజ్జిగ, చలివేంద్రాలను ఏర్పాటు చేసి వారి చేతుల మీదుగా రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజల దాహార్తిని తీర్చేందుకు గత 8 సంవత్స రాలుగా రాజనేని రామానాయుడు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మజ్జిగ, చలివేంద్రాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి రాజనేని రామానాయుడు, ట్రస్ట్ సభ్యులు బాబు, భాస్కర్, రైటర్ కస్తూరయ్య, స్వామి తదితరులు పాల్గొన్నారు.

నరుకూరులో వన్ మంత్ - వన్ విలేజ్ రెవెన్యూ వేదిక

-రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ

తోటపల్లి గూడూరు, మార్చి 28, ప్రభాతవార్త : మండలంలోని నరుకూరు సచివాలయంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపట్టిన వన్ మంత్ వన్ విలేజ్ కార్యక్రమంలో భాగంగా రెవెన్యూ సమస్యల పరిష్కార వేదిక శనివారం నిర్వహించారు. గ్రామస్థులు, ముఖ్యంగా రైతులు ఎదుర్కొంటున్న భూసంబంధిత సమస్యలను అధికారులకు నేరుగా తెలియజేసే అవకాశం కల్పించగా, పలు ఫిర్యాదులను స్వీకరించి తక్షణ పరిష్కారానికి చర్యలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో భాగంగా అర్హులైన రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాలను పంపిణీ చేసి ప్రభుత్వం రైతుల పట్ల ఉన్న కట్టుబాటును మరొక్కసారి చాటింది. ఈ సందర్భంగా వీఆర్వో జనార్ధన్ మాట్లాడుతూ వన్ మంత్ వన్ విలేజ్ కార్యక్రమం ద్వారా ప్రతి నెలా ఒక గ్రామాన్ని ఎంపిక చేసి అక్కడి రెవెన్యూ సమస్యలను వేగంగా పరిష్కరించడం లక్ష్యమని తెలిపారు. భూ రికార్డుల సరిదిద్దడం, పాస్ పుస్తకాల జారీ, ఇతర పరిపాలనా సమస్యల పరిష్కారం ఈ వేదిక ద్వారా సులభతరం అవుతుందని పేర్కొన్నారు. అనంతరం రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాలను పంపిణీ చేశారు. నరుకూరు వీఆర్వో జనార్ధన్, విలేజ్ సర్వేయర్ జావిద్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్య ఉప కేంద్రంలో స్వర్ణాంధ్ర,స్వచ్ఛాంధ్ర కార్యక్రమం

కోట, మార్చి28ప్రభాతవార్త : కోట మండలం చిట్టేడు ఆరోగ్య ఉప కేంద్రంలో శనివారం స్వర్ణాంధ్ర,,స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా ఆసుపత్రి ప్రాంగణంలో డాక్టర్ నాగరాజు ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. పరిసరాల్లోని చెత్తా చెదారంతోపాటు వ్యర్థాలను తొలగించి శుభ్రం చేశారు. తడి పొడి చెత్త, ప్లాస్టిక్ వస్తువులను వేరు చేశారు. ఈ కార్యక్రమంలో ఎఎన్ఎం, ఆశావర్కర్లు, పాల్గొన్నారు.

స్వర్ణ గ్రామం తనిఖీ

బిట్రగుంట మార్చి 28 ప్రభాతవార్త : బోగోలు మండలం విశ్వనాథరావుపేట పంచాయతీలోని ఒకటవ స్వర్ణ గ్రామాన్ని శనివారం ఎంపీడీవో సుబ్రహ్మణ్యం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో ఉద్యోగుల పనితీరుపై ఆరా తీశారు. స్వర్ణ గ్రామంలో ప్రజలకు అందుబాటులో ఉండి మెరుగైన సేవలు అందించాలని ఆయన ఆదేశించారు. ప్రభుత్వ నిబంధనలను అనుసరించి ఉద్యోగుల హాజరు కూడా తనిఖీ చేశారు.

బుడంగుంట గిరిజన కాలనీ పేదలకు అన్నదానం

కావలి, మార్చి 28 ప్రభాతవార్త : కలిగిరి మం డలం ,తూర్పు దూబగుంట నివాసులు కీశే.గణేశం మీరారెడ్డి ద్వితీయ వర్ధంతి సందర్భంగా వారి సతీ మణి గణేశం వరలక్ష్మమ్మ కుటుంబసభ్యుల సహకా రంతో సంయుక్త సేవా సంస్థ వ్యవస్థానక అధ్యక్షుడు సురేంద్ర ఆధ్వర్యంలో పట్టణంలోని పరిసర ప్రాంతమైన బుడంగుంట గిరిజన కాలనీలోని పేదలకు అన్నదానం చేయడం జరిగింది. ఈ సందర్భంగబా సంయుక్త సేవాసంస్థ వ్యస్థాపక అధ్యక్షులు సురేంద్ర మాట్లాడుతూ మా సంస్థ ద్వారా పేదలకు అన్నదానం చేసిన మీరారెడ్డి కుటుంబసభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. గణేశం మీరారెడ్డి పవిత్ర ఆత్మశాంతి కలగాలని భగవంతున్ని ప్రార్థిస్తూ ఉన్నామని తెలిపారు. ఈకార్యక్రమంలో మీరారెడ్డి కుటుంబ సభ్యులు, సంస్థ విద్యార్థులు స్వాతి, మైష పాల్గొన్నారు.

నెల్లూరు రూరల్ లో 3వ విడత అభివృద్ధి జాతర

శాసనమండలి సభ్యులు టీడీపీ జిల్లా అధ్యక్షులు బీద రవి చంద్ర

నెల్లూరు, మార్చి 28, ప్రభాతవార్త-వైద్యం నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని 19వ డివిజన్, శ్రీహరి నగర్ లో 55 లక్షల రూపాయల వ్యయంతో నిర్మిస్తున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన శాసనమండలి సభ్యులు టీడీపీ జిల్లా అధ్యక్షులు బీద రవిచంద్ర, జిల్లా ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర్లు రెడ్డి, రాష్ట్ర ఇన్ ల్యాండ్ వాటర్ వేస్ అథారిటీ ఛైర్మెన్ జెడ్. శివప్రసాద్ టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి. కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ఎప్పుడూ విభిన్నమైన ఆలోచనలతో కొత్త కార్యక్రమాలు చేపడుతుంటారు. శాసనమండలి సభ్యులు టీడీపీ జిల్లా అధ్యక్షులు బీద రవిచంద్ర. రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో వందల కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయి. రాష్ట్రంలో ఏ శాసనసభ్యులు చేయని విధంగా అభివృద్ధి పనులకు ఎక్కువ నిధులు నెల్లూరు రూరల్ నియోజకవర్గానికి తీసుకువచ్చింది నెల్లూరు రూరల్ శాసనసభ్యులు కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి. జిల్లా ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర్లు రెడ్డి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత చంద్రబాబునాయుడు ఆశీస్సులతో నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో 614 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయి. తరువాత 19వ డివిజన్ అభివృద్ధికి 8 కోట్ల 50 లక్షల రూపాయల నిధులు కేటాయించాము. టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి. నెల్లూరు రూరల్ లో జరిగే అభివృద్ధి కార్యక్రమాల వేగాన్ని సీనియర్ శాసనసభ్యులు కూడా అందుకోలేకున్నారు. రాష్ట్ర ఇన్ ల్యాండ్ వాటర్ వేస్ అథారిటీ ఛైర్మెన్ జెడ్. శివప్రసాద్. పై కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ మారంరెడ్డి జ్యోతి ప్రియా, క్లస్టర్ ఇంచార్జ్ నూకరాజు మదన్ కుమార్ రెడ్డి, 19వ డివిజన్ టిడిపి అధ్యక్షుడు బొప్పూరు ప్రసాద్, టిడిపి నాయకులు జానా శివయ్య, కాయల మధు, కోరెం ప్రవీణ్, లక్ష్మయ్య, జనసేన నాయకులు కాకు మురళి రెడ్డి, టిడిపి, జనసేన, బీజేపీ నాయకులు స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

ట్రస్టు సేవలు ఇతరులకు స్ఫూర్తిదాయకం

కోవూరు, మార్చి 28 పభాతవార్త : కోవూరులోని తాలకా ఆఫీస్ సెంటర్‌లో దుగ్గిశెట్టి కోటయ్య సత్రం వద్ద ఏర్పాటు చేసిన మజ్జిగ చలివేంద్రంను శనివారం జిల్లా టీడీపీ ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర్లురెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ ఈ ప్రాంతంలో గతంలో బాటసారులు సేద తీరడం కోసం స్వర్గీయ దుగ్గిశెట్టి కోటయ్య పేరు మీద ఈ సత్రం నెలకొల్పారన్నారు. వంశ పారంపర్య ట్రస్టీ అయిన వారి మనవడు దుగ్గిశెట్టి రామ్మూర్తి తాతగారి ఆశయాలకు అనుగుణంగా ఇప్పటికీ అనేక సేవా కార్యక్రమాలను చేపడుతూనే ఉన్నారన్నారు. ప్రతి సంవత్సరం వేసవి కాలంలో ఈ చలివేంద్రం ఏర్పాటు చేయడంతో పాటు పేద వైశ్య విద్యార్థులకు ఉపకార వేతనాలు కూడా నిరాటంకంగా అందిస్తూనే ఉన్నారన్నారు. ఈ సంవత్సరం వేసవి కాలంలో ఎండలు ఎక్కువగా ఉంటాయని వాతావరణ శాఖ అంచనా వేయడం జరిగిందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని కోవూరు ప్రాంతంలో దాతలు ఎక్కువగా చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా ఆయన విజ్ఞప్తి చేశారు. అనంతరం చలివేంద్రం ప్రారంభించి మజ్జిగ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సమాచార హక్కు సంఘం అధ్యక్షుడు విజయకుమార్, న్యాయవాది రవీంద్ర, టీడీపీ నాయకులు సత్యనారాయణరెడ్డి, శివకుమార్, విజయ్, నరసింహారావు, మురళి, లక్ష్మయ్య, రంగారెడ్డి, భగవాన్, తదితరులు ఉన్నారు.

పీ-4 భవనాన్ని పరిశీలన



కోవూరు, మార్చి 28 పభాతవార్త : స్థానిక తాలూకా కార్యాలయ ప్రాంగణంలో నూతనంగా నిర్మించిన పీ-4 భవనాన్ని జిల్లా పరిషత్ సీఈవో నిశిత పరిశీలన చేపట్టారు. సోమవారం నిర్వహించనున్న పీ-4కు సంబంధించి నియోజకవర్గ స్థాయి సమావేశానికి సంబంధించి ఆయన ఎంపీఈవో శ్రీహరిరెడ్డితో ప్రత్యేకంగా చర్చించారు. కోవూరులోని పీవీఆర్ కళ్యాణ మండపంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని ఎంపీడీవో శ్రీహరిరెడ్డి తెలిపారు. ఈ కార్యమంలో సచివాలయ ఉద్యోగులు, తదితరులు ఉన్నారు.

ఉపాధి హామీ పథకంలో సామాజిక తనిఖీ: తప్పులపై జరిమానా విధింపు

కొడవలూరు,మార్చి 28 ప్రభాతవార్త : ప్రజా పరిషత్ కార్యాలయం ఆవరణలో శనివారం 17వ విడత ఉపాధి హామీ పథకానికి సంబంధించిన సామాజిక తనిఖీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి అడిషనల్ ప్రాజెక్ట్ డైరెక్టర్ స్వరూప్ కుమార్, జిల్లా విజిలెన్స్ అధికారి విజయలక్ష్మి, క్వాలిటీ కంట్రోల్ అధికారి కిషోర్ కుమార్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగాఎస్.ఆర్.పి రవికుమార్, వారి సిబ్బంది మండలంలోని అన్ని గ్రామపంచాయతీలకు సంబంధించిన ఉపాధి హామీ పథకం సామాజిక తనిఖీ నివేదికలను సమర్పించారు. అనంతరం ప్రిసైడింగ్ అధికారి మరియు ఇతర అధికారులు ఆ నివేదికలను పరిశీలించారు. పరిశీలనలో భాగంగా పెయ్యలపాలెం,యల్లాయపాలెం గ్రామాలకు చెందిన క్షేత్ర సహాయకులు మస్టర్లలో చేసిన లోపాలను గుర్తించారు. దీనిపై రూ. 12,550 జరిమానా విధించారు. ఈ కార్యక్రమంలోఎంపీడీవో వెంకట సుబ్బారావు, ఏపీఓ ఆచయ్య, జ్ఞానప్రకాశ్, టెక్నికల్ అసిస్టెంట్ సుప్రజ, ఈసీ సోఫియా, ఫీల్డ్ అసిస్టెంట్లు మరియు ఇతర కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

వయోనా ఫ్యాక్టరీ పన్ను బకాయిల చెల్లింపుకు గడువు విజ్ఞప్తి

కొడవలూరు,మార్చి28 ప్రభాతవార్త : మండలం, రేగడి చెలిక పంచాయతీ పరిధిలో ఉన్న వయోనా పారిశ్రామిక ఫ్యాక్టరీకు సంబంధించిన పంచాయతీ పన్ను బకాయిలు మొత్తం రూ. 75,96,424గా నమోదయ్యాయి. ఇందులో ఇప్పటివరకు రూ. 36,13,268 చెల్లించినట్లు ఫ్యాక్టరీ ప్రతినిధులు వెల్లడిం చారు. మిగిలిన బకాయి మొత్తాన్ని చెల్లించేందుకు కొంత గడువు మంజూరు చేయాలని కోరుతూ, ఫ్యాక్టరీ ప్రతిని ధులు స్థానిక ఎంపీడీవో వెంకట సుబ్బారావును ఆయన కార్యాలయంలో కలిసి వినతి పత్రం సమర్పి ంచారు. దీనిపై స్పందించిన అధికారులు, పరిస్థితులను సమగ్రంగా పరిశీలించి తగిన నిర్ణయం తీసుకుంటామని తెలిపారు.

రెడ్‌పిల్స్ పాఠశాల విద్యార్థులు మజ్జిగ పంపిణీ

కావలి, మార్చి 28 ప్రభాతవార్త :కావలి రెడ్‌పిల్స్ పాఠశాల విద్యార్థులు గత ఏడాది నవంబర్‌లో నిర్వహించి రెడ్‌పిల్స్ విద్యార్థుల జాతర నుండి వచ్చిన లాభాన్ని ఏదో ఒక మంచి కార్యక్రమానికి ఉపయోగించాలనే ఉద్దేశ్యంతో శనివారం ఉదయగిరి రోడ్డులోని విశ్వోదయ పాఠశాల వద్ద విద్యార్థుల చేత పాఠశాల యాజమాన్యం పదవ తరగతి పరీక్షలు రాస్తున్న విద్యార్థులకు చల్లటి మజ్జిగను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమం చేపట్టిన పాఠశాల యాజమాన్యం, విద్యార్థులకు పలువురు అభినందించడం జరిగింది. ఇలాంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థులు సమాజానికి ఇతరులకు సేవ చేయడం వంటి ప్రాముఖ్యతను తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

చెత్త విభజన చేసేందుకు అవగాహన

కావలి, మార్చి28 ప్రభాతవార్త : స్వర్ణాంధ్ర, స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా పురపాలకసంఘం కమిషనర్ శ్రావన్‌కుమార్ ఆధ్వర్యంలో శనివారం పట్టణంలోని ప్రజలకు అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, కళాశాలలు, వైద్యశాలలు, అంగన్‌వాడీ పాఠశాలలు, హాస్టళ్ళు, బ్యాంకులు పోస్టాఫీసుల్లో వందశాతం చెత్త విభజన చేయుటపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. అనంతరం అందరి చేత ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. ఈకార్యక్రమంలో మున్సిపల్ శానిటరీ ఇన్స్‌పెక్టర్, సెక్రటరీలు, మేస్త్రీలు పాల్గొన్నారు.

డీసీపీ సరిత సేవలు అభినందనీయం

కావలి, మార్చి 28 ప్రభాతవార్త :విజయవాడ డిప్యూటి కమిషనర్ ఆఫ్ పోలీస్ అధికారి కె జివి.సరిత సేవలు అభినందనీయమని లోక్ అదాలత్ సభ్యులు ఎం.మాలకొండరెడ్డి పేర్కొన్నారు. విజయవాడ డీసిపి కెజివి.సరిత కావలికి విచ్చేసిన సందర్భంగా మాలకొండరెడ్డి వారిని మర్యాదపూర్వకంగా కలసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సరిత పోలీస్ వ్యవస్థకు ఎనలేని సేవలు అందిస్తూ యూనివర్శిటీలు, కళాశాలలకు వెళ్ళి వారిని విలువలతో కూడిన విద్యను అభ్యసించాలని ఉజ్వల భవిష్యత్తు కోసం మంచి నడవడిక కుటుంబ వ్యవస్థ పట్ల గౌరవంతో జీవించాలని విద్యార్థులను మేల్కొల్పుతున్నారన్నారు. కావున సరిత సమసమాజానికి పోలీసు వ్యవస్థకు వన్నె తెస్తూ సమర్థవంతమైన పోలీస్ అధికారిగా వారి సేవలు ప్రసంశనీయమని పేర్కొన్నారు.

వైభవంగా పల్లకి సేవ

కోవూరు, మార్చి 28 పభాతవార్త : కోవూరులోని గాంధీ పార్కు సెంటర్‌లో వెలసి ఉన్న శ్రీ కోదండరామ స్వామి దేవస్థానంలో శనివారం ప్రాత : కాలమునే స్వామివారికి ఆలయ ప్రధాన అర్చ కులు శ్రీకాంతాచార్యుల ఆధ్వర్యంలో అభిషేక పూ జలను సాంప్రదాయబద్ధంగా భక్తిశ్రద్ధలతో నిర్వహి ంచారు. ఈ సందర్భంగా పల్లకి సేవ కార్యక్ర మాలను కన్నులపండువగా చేపట్టారు. ఈ కార్యక్ర మంలో మాజీ సీడీసీ చైర్మన్ జక్కంరెడ్డి కృష్ణారెడ్డి, ఆలయ మాజీ చైర్మన్ వెంకటేశ్వర్లు, భక్తులు ఉన్నారు.

ఇండియన్ నేషనల్ టాలెంట్ సెర్చ్ ఒలింపియాడ్‌లో చైతన్య విద్యార్థుల ప్రతిభ

కోవూరు, మార్చి 28 పభాతవార్త : దేశస్థాయిలో ఏ పరీక్షలు జరిగినా అందులో తెలుగు విద్యార్థులే ముంద ంజలో ఉంటున్నారని జిల్లా టీడీపీ ప్రధాన కార్య దర్శి వెంకటేశ్వర్లురెడ్డి అన్నారు. కోవూరులోని శ్రీచైతన్య ఆంగ్ల మాధ్యమ పాఠశాలలో శనివారం ఇండియన్ నేషనల్ టాలెంట్ సెర్చ్ ఒలింపియాడ్‌లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మెడల్స్, బహుమతులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ ఈ టాలెంట్ టెస్ట్‌లో ఈ పాఠశాలకు సంబంధించిన 242 మంది విద్యార్థులు పాల్గొని అందులో 195 మంది మెడల్స్ సాధించడం ఇతరులకు స్ఫూర్తిదాయమన్నారు. మన విద్యార్థుల ప్రతిభతో ప్రపంచంలోని అన్ని దేశాల్లో ఉద్యోగాలు, వ్యాపారాలు చేస్తున్నారంటే అందుకు ప్రధాన కారణం విద్యలో రాణించడమే అన్నారు. ప్రపంచ వ్యాప్తంగా విద్యారంగంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా మన విద్యార్థులు కూడా పోటీతత్వాన్ని అలవరుచుకోవాలన్నారు. ఈ సందర్భంగా టాలెంట్ టెస్ట్‌లో మొదటి బహుమతి సాధించిన ఎల్. విజ్ఞిత్‌రెడ్డి, ఎం. లాస్యప్రియ, రెండవ బహుమతి సాధించిన ఏ. వర్షన్, మూడవ బహుమతి సాధించిన కె.రితిక్ రాజ్, ఏ. బాల అక్షిత్, ఎం. ప్రదీప్తిలకు మెడల్స్, బహుమతులు అందజేసి ప్రత్యేకంగా అభినందించారు. పాఠశాల ప్రిన్సిపాల్ ఎస్‌కే అస్మత్ బేగం, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉన్నారు.

నేడు ఘనంగా తెలుగుదేశం పార్టీ

ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహించండి

చేజర్ల మార్చి 28 ప్రభాతవార్త : ఆత్మకూరు నియోజకవర్గ శాసనసభ్యులు రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి సూచనల మేరకు తెలుగుదేశం పార్టీ 44 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఆదివారం ఉదయం ఘనంగా నిర్వహించాలని తెలుగుదేశం పార్టీ మండలాధ్యక్షులు షేక్ సిరాజుద్దీన్, తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి తలపన్నేని జయంతిలునాయుడు తెలిపారు. ఈ సందర్భంగా మండలంలోని అన్ని గ్రామాలలో తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించాలని సూచించారు. అలాగే 9 గంటలకు మండలకేంద్రమైన చేజర్ల బస్టాండ్ సెంటర్‌లో ఉన్న స్వర్గీయులు నంద మూరి తారకరామారావు విగ్రహానికి పూలమాల వేసి తెలుగుదేశం పార్టీ జెండాను ఎగురవేసి కార్యక్రమంలో మండల నాయకులు తెలుగుదేశం పార్టీ అభిమానులు అందరు పాల్గోనాలని పిలుపునిచ్చారు.

ఆదూరుపల్లిలో పాఠశాలనుతనిఖీ చేసిన డైట్ అధ్యాపకులు

చేజర్ల మార్చి 28 ప్రభాతవార్త : చేజర్ల మండలంలోని ఆదూరుపల్లి జి.సి పాఠశాలను ప్రభుత్వ జిల్లా విద్యా శిక్షణ సంస్థ (డైట్) పల్లిపాడు లెక్చరర్ అరిగెల విజయ్ కుమార్ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలో పలు రికార్డులను పరిశీలి ంచారు. అనం తరం విద్యార్థుల ప్రతిభ, విద్యార్థుల అసెస్మె ంట్ బుక్స్, పాఠశాల పరిశుభ్రత మధ్యహ్న బోజనం విద్యార్థులతో కలిసి బోజనం చేసి సంతృప్తి వ్యక్త పరచారు. ఈకార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి. సుమతి ఉపాధ్యాయులు, ఎం .పుణ్యవతి ఎస్ఎంసి చైర్మన్ షేక్ షణ్వాజ్ ఉన్నారు.

మంత్రి ఆనం చొరవతో పునః ప్రారంభం కానున్న బస్సు

పేరు మార్పు ప్రకటన

నేను, **దేశిరెడ్డి అనిల్ రెడ్డి (పాత పేరు)**, డోర్ నం.25-9-118, 2వ క్రాస్ రోడ్, జిల్లా పరిషత్ కాలని, పొదలకూర్ రోడ్, నెల్లూరు 524004, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్ నందు నివసిస్తున్నాను. నేను నా పేరును **దేశిరెడ్డి అనిల్** (కొత్త పేరు) తండ్రి దేశిరెడ్డి దశరధ రామి రెడ్డి అని మార్చుకొన్నానని ఇందుమూలంగా ప్రకటిస్తున్నాను.

చేజర్ల మార్చి 28 ప్రభాతవార్త : నెల్లూరు నుండి గతంలో రాత్రి 9.50 గంటలకు నడిచే " శివపాస్టు " బస్సు సర్వీస్ 5 ఏళ్ళుగా నిలిచిపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వ్యాపారస్తులు, ఉద్యోగులు తమ పనులు ముగించుకొని తమతమ గ్రామాలు చేరుకునేందుకు ఈ సర్వీస్ ఎంతో ఉపయోగకరంగా ఉండేది. ప్రస్తుతం రాత్రి 8.30 నిమిషాల తరువాత బస్సులు లేకపోవడంతో ప్రవేటు వాహనాలపై ఆధార పడాల్సి వస్తోంది. దీని వల్ల ఆర్థిక బారం, భద్రత సమస్యలు ఎదురౌతున్నాయి. ఈ నేపద్యంలో ఈ సమస్యను మండల ప్రజలు దేవదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన మంత్రి వెంటనే నెల్లూరు రీజనల్ మేనేజర్ షేక్ షమీమ్‌కు ప్రతినిధి పత్రం పార్వర్డ్ చేశారు. ఈ రిప్రజెంటేషన్‌ను చేజర్ల మండలం టిడిపి అద్యక్షులు షేక్ సిరాజుద్దీన్ భారత్ మహాసేన నాయకులు జువ్విగుంట బాబు, ఎల్‌వి ప్రసాద్ నెల్లూరు రీజనల్ మేనేజర్ షమీమ్‌కి అందజేశారు. రీజినల్ మేనేజర్ షేక్. షమీమ్ నెల్లూరు -1 డిపో మేనేజర్‌తో చర్చించి ఒక వారంలో " శివపాస్టు " బస్సు సర్వీసును పునరుద్ధరించేలా చర్యలు తీసుకుంటామని హామి ఇచ్చారు. ఈ నిర్ణయంపై స్దానికులు సంతప్తి వ్యక్తం చేస్తు త్వరితగతిన సర్వీస్ ప్రారంభించాలని కోరారు.

వైభవంగా కోదండరామస్వామి రథోత్సవం



కావలి, మార్చి 28 ప్రభాతవార్త : స్థానిక ఏరియా వైద్యశాల ఎదురుగా ఉన్న దక్షిణంపేట శ్రీ కోదండరామస్వామి ఆలయంలో స్వామి తిరుణాళ్ళలో భాగంగా శనివారం సీతారాములను రథంపై పురవీధుల్లో అంగరంగ వైభవంగా ఊరేగించారు. ఈ రథాన్ని ప్రజ లు, భక్తాదులు అత్యతంత భక్తిశ్రద్ధలతో లాగుతూ తమ భక్తిని చాటుకొన్నారు. అనంతరం స్వామివారికి పూజలు నిర్వహించి నైవేద్యాలు ఉంచి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. పోలీసులు భక్తులకు ఎలాటి అసౌకర్యాలు కలగకుండా బందోబస్తు నిర్వహిం చారు.

దగదర్తి మండలంలో మొక్కుబడిగా సాగిన ఉపాధి హామీ సామాజిక తనిఖీలు

- ఐదు సంవత్సరాల క్రితం మరణించిన వారికి మస్టర్లు - తెలంగాణ తమిళనాడు కర్ణాటకలో ఉంటున్న వారికి మస్టర్లు - పని చేసిన వారికి మాత్రం పంగనామాలు - వారికి వచ్చిన వారికి పనికిరాకనే ఇంటి దగ్గర కూర్చుండబెట్టి నగదు పంపిణీ - ఇదెక్కడి విడ్డూరం అంటున్న మండల వాసులు

దగదర్తి, మార్చి 28, ప్రభాతవార్త : 2024-25 వార్షిక సంవత్సరానికి సంబంధించి శనివారం మండల కేంద్రమైన దగదర్తిలో జరిగిన ఉపాధి హామీ వార్షిక సామాజిక తనిఖీ కార్యక్రమం మొక్కుబడిగా సాగింది. గ్రామాల వారీగా జరిగిన తనిఖీలలో ఒకే ఫొటోలు పలుమార్లు వాడి అక్రమాలకు పాల్పడ్డారని, ఐదు సంవత్సరాల క్రితం మరణించిన వారికి 2024-25లో మస్టర్లు వేశారని, తెలంగాణ కర్ణాటక, తమిళనాడులో ఉన్న వారికి అక్రమంగా ప్రభుత్వ నగదును దోచి పెట్టారని ఆధారాలతో సహా పలుచోట్ల పలువురు ఫిర్యాదులు చేసిన అక్రమాలు జరగనట్లే సక్రమంగా ఉన్నట్లే చూపి మమ అనిపించారు తప్ప అక్రమార్కుల పట్ల చర్యలు తీసుకుంటున్నామన్న సంకేతాలు సభలో వినిపించలేదని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. మండలంలో 24-25 సంవత్సరానికి సంబంధించి 1490 పనులకు సంబంధించి కూలీలకు ఆరు కోట్ల 57 లక్షల 351 రూపాయలు మెటీరియల్ కాంపోనెంట్ కింద కోటి 89 లక్షల 44 వేల, 973 రూపాయలు మొత్తంగా ఎనిమిది కోట్ల 43 లక్షల 20 వేల 865 రూపాయలు ఖర్చు చేసినట్లు సామాజిక తనిఖీ వేదికగా అధికారులు వెల్లడించడం గమనార్హం. ముఖ్యంగా మండలంలో వెలుపోదు గ్రామంలో పనికి వెళ్లకుండా ఇంటి వద్ద ఉన్న వారికి మస్టర్లు వేశారని, ఇతర రాష్ట్రాల్లో ఉన్న వారికి మస్టర్లు వేశారని, ఐదు ఆరు సంవత్సరాల క్రితం చనిపోయిన వారికి కూడా మస్టర్లు వేసి ప్రభుత్వ నగదును దోచుకున్నారని లోకాయుక్తకు ఫిర్యాదు చేయడంతో ఆ ఒక్క గ్రామంలో మినహా మిగిలిన అన్ని గ్రామాలలో సక్రమంగానే జరిగినట్లు అధికారులు వ్యవహరించిన తీరును సామాజిక తనిఖీ వేదికగా విచ్చేసిన మండల వాసులు తీవ్రంగా ఆక్షేపించారు. మండలంలో జరిగిన ఉపాధి హామీ పనులలో సమగ్రమైన విచారణ జరిపితే సుమారు కోటి రూపాయలు మేరా అక్రమాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉందని పలువురు వ్యాఖ్యానిస్తూ ఉండడం గమనార్హం. మండలంలో అనంతవరం గ్రామంలో 9,883 రూపాయలు బోడగుడిపాడు గ్రామంలో 878 రూపాయలు దగదర్తిలో 15,467 రూపాయలు, దామవరంలో 2279 రూపాయలు, ధర్మవంలో రూ.2779, దుండిగం రూ.733, మనుబోలుపాడు గ్రామంలో రూ.9804, శ్రీరాంపురంలో రూ.579, తడకలూరులో రూ.64609, తరుమెర్లలో రూ.774, ఊచకుంటపాలెం రూ.7365, ఉలవపాడు గ్రామంలో రూ.63093, ఎలమంచిపాడు గ్రామంలో రూ.1026 అక్రమాలు జరిగినట్లు అధికారులు వెల్లడించారు. కేకేగుంట పంచాయతీలు మూడు లక్షల 2 వేల 941 రూపాయలు అక్రమాలను పునర్విచారించాలని ఏపీడీ నిర్ణయం తీసుకున్నట్లు ఎస్ఆర్పీ రవి తెలిపారు. మండలంలో మొత్తం రెండు లక్షల పది వేల 363 రూపాయల అక్రమాలను ఇప్పటికే అక్రమాలు జరిగినట్లు తేల్చినట్లు మరో పదకొండ లక్షల పది వేల 556 రూపాయలు అక్రమాలకు సంబంధించి పునర్ విచారణ జరపాలని నిర్ణయం తీసుకున్నట్లు అధికారులు వెల్లడించారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి దగదర్తి మండలంలో ఉపాధి హామీ పథకంలో జరిగిన అవినీతిపై సమగ్ర విచారణ జరిపి పక్కదారి పట్టిన లక్షలాది రూపాయల ప్రభుత్వ సొమ్మును కాపాడాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

అజీజ్, సోమిరెడ్డిల ఆదర్శం - 42వ డివిజన్ కార్పోరేటర్ ఆల్‌హాజ్ షేక్,కరీముల్లా

నెల్లూరు కార్పోరేషన్, మార్చి 28 ప్రభాతవార్త : నేడు కూటమి ప్రభుత్వ పాలనలో ఎందరో నేతలు ఆదర్శంగా నిలుస్తున్నారని రాష్ట్ర వక్ఫ్‌బోర్డు ఛైర్మెన్ అబ్దుల్ అజీజ్, సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డిలను ఆదర్శంగా తీసుకొని, లబ్బైక్ హజ్ అండ్ ఉమ్రా టూర్స్ అండ్ ట్రావెల్స్ అధినేత్రి సయ్యద్ షబానా పర్వీన్ ముందుకు వచ్చి దర్గాలోని లంగర్‌ఖానా నందు భక్తులకు అందించే అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో భాగస్వాములు అయ్యి సొంత నిధులతో 10 బియ్యం బస్తాలను నేడు అందించడం భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలను కొనసాగిస్తానని చెప్పడం నిజంగా సంతోషించదగ్గ విషయమని 42వ డివిజన్ కార్పోరేటర్ అల్‌హాజ్ షేక్ కరీముల్లా పేర్కొన్నారు. శనివారం దర్గాలో నిర్వహిస్తున్న లంగర్‌ఖానాలో సయ్యద్ షబానా పర్వీన్ తన సంపాదనలోని కొంతభాగంలో పేద ప్రజలకు సేవ చేయాలనే గొప్ప సంకల్పంతో నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలలో భాగంగా కసుమూరు దర్గాలో బియ్యం బస్తాలను అందించారు. దర్గా కమిటీ సభ్యులు ముందుగా దాతలకు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా దాతలు మాట్లాడుతూ సోమిరెడ్డి, అబ్దుల్ అజీజ్ ఇద్దరూ కూడా ఎప్పటికప్పుడు సమన్వయంతో దర్గాకు వచ్చే భక్తులకు నిత్యం అన్నదానం చేయడం సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో దర్గా ఈఓ షేక్ షరీఫ్ కేర్‌బేకర్ పఠాన్ అస్లాం అలీ, దర్గా టిడిపి నాయకులు హనీఫ్, అన్వర్, లగున్నాని వెంకయ్య, బుర్ర శీను, చిన్నబాబు, మాలాద్రి దర్గా కాంట్రాక్టర్ ముజాహిద్ తదితరులుపాల్గొన్నారు.

బాకీ ఉన్న తాగునీటి కొళాయి కనెక్షన్లు తొలగింపు

నెల్లూరు కార్పోరేషన్, మార్చి 28 ప్రభాతవార్త : నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ వై.ఒ.నందన్ ఆదేశాల మేరకు స్థానిక పెద్దబజారు ప్రాంతంలోని కేజీఎన్ డీలక్స్ అపార్ట్‌మెంటు పేరిట 8ఏళ్ళ నుంచి కొళాయి పన్ను రూ.4లక్షలు బాకీ ఉన్న కారణంగా తాగునీటి కొళాయి కనెక్షన్‌ను శనివారం తొలగించారు. అపార్ట్‌మెంటుకు సంబందించిన డ్రైనేజీ కనెక్షన్ బ్లాక్ చేశారు. ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ రెవెన్యూ ఇన్స్‌పెక్టర్ కార్తీక్, అడ్మిన్ కార్యదర్శి ప్రసాద్, ఇంజనీరింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా కలెక్టరేట్‌లో నారాయణాచార్యులు 113 వ జయంతి వేడుకలు



నెల్లూరు కలెక్టరేట్, మార్చి 28, ప్రభాతవార్త : శనివారం స్థానిక కలెక్టర్ కార్యాలయములోని తిక్కన ప్రాంగణంలో యువజన సర్వీసుల శాఖ ఆధ్వర్యములో పుట్టపర్తి నారాయణాచార్యులు 113వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించిన అనంతరం జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ పుట్టపర్తి నారాయణాచార్యులు బహు భషా కోవిదుడని కొనియాడారు. రచయిత, అనువాదకుడు మరియు సాహిత్యంలో సాంప్రదాయాన్ని ఆధునికతతో మేళవించి రచనలు చేసిన గొప్ప వ్యక్తిగా గుర్తింపు పొందారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి విజయ కుమార్, యువజ నర్వీసుల శాఖ అధికారి ఖయ్యూం తదితరులు పాల్గొన్నారు.

శ్రీమల్లికార్జునస్వామి కామాక్షితాయి బ్రహ్మోత్సవాలకు సంబంధించి స్తంభ ప్రతిష్ట మహోత్సవం

బుచ్చి మార్చి 28 ప్రభాతవార్త పవిత్ర పుణ్యక్షేత్రమైన జొన్నవాడలోని శ్రీమల్లి కార్జునస్వామి కామాక్షితాయి సన్నిధిలో మే నెల 7 నుండి మే నెల 17 వరకు జరుగు వార్షిక బ్రహ్మోత్సవాలకు ఆదిఘట్టంగా నిర్వహించిన స్థంభ ప్రతిష్టా కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. వేద మంత్రోచ్చరణ నడుమ, అర్చకుల ఆశీర్వా దాలతో ఈ పవిత్ర కార్యక్రమం భక్తిశ్రద్ధలతో నిర్వహించబడింది. దేవస్థానం అర్చకులు శాస్త్రోక్తంగా విధానంలో స్తంభ ప్రతిష్ట నిర్వహించగా భక్తులు పాల్గొని స్వామి వారి,అమ్మవారి కృపకు పాత్రులు అయ్యారు. ఈ సందర్భంగా పూజా కార్యక్రమాలు, మంగళవాయిద్యాలు మధ్య ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. ఈకార్యక్రమంలో దేవస్థాన చైర్మన్ తిరుమూరు అశోకర్‌రెడ్డి, దేవస్థాన సహాయ కమీషనర్ మరియు కార్యనిర్వహణాధికారి ఆర్యభూమి వెంకట శ్రీనివాసులురెడ్డి, పాలక మండలి సభ్యులు నక్కల శివకృష్ణ, పెన్నత్తూరు సుమలత, జొన్నలగడ్డ వరలక్ష్మీ, కీలుకుప్ప శ్రీనివాసులు, ముంగరసుధాకర్, ఆలయ అర్చకులు వేదపండితులు సిబ్బంది భక్తులు తదితరులు పాల్గొన్నారు.

మాట నిలుపుకున్న ప్రశాంతమ్మ
బుచ్చిలో ఎన్‌టిఆర్ విగ్రహానికి శంకుస్థాపన

బుచ్చి మార్చి 28 ప్రభాతవార్త తెలుగుదేశం పార్టీకి బుచ్చిరెడ్డిపాళెంకి విడదీయరాని అనుబంధం ఉంది. దివంగతనే ఎన్‌టిఆర్ పార్టీ స్థాపించిన తరువాత రాష్ట్రంలో పార్టీలో బుచ్చిరెడ్డిపాళెం నాయకులు చాలా కీలకమైన పాత్ర వహించారు. దివంగతనేత బెజవాడ పాపిరెడ్డి తెలుగుదేశం పార్టీలో ఎన్‌టిఆర్ తరువాత అంతటి స్థానం ఉండేదని,సైకిల్ గుర్తు కూడా బెజవాడ పాపిరెడ్డి ప్రతిపాదించారనితెలిసింది. అంతటి అనుబంధం ఉన్న గ్రామంలో ఇంత వరకు ఎన్‌టిఆర్ విగ్రహంలేని లోటుతెలుగుదేశం నాయకులలో కార్య కర్తలలో ఉండేది. కోవూరు శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డికి గత సంవత్సరం నాయకులు బుచ్చి లో దివంగత నేత ఎన్‌టిఆర్ విగ్రహం ఏర్పాటు చేయమని కోరడం జరిగింది. స్పందించిన ఆమె బుచ్చిలో ఎన్‌టిఆర్ విగ్రహం ఏర్పాటు చేయిస్తానని హామి ఇచ్చిరు. 29వ తేది ఉదయం 10 గంటలకు వవ్వేరు బ్యాంకు ఎదురుగా హైవేలో ఎన్‌టిఆర్ విగ్రహం ఏర్పాటుకు ఎమ్మెల్యే ప్రశాంతరెడ్డి సన్నాహాలు చేయించడం పట్ల 43 సంవత్సరాల టిడిపినాయకులు,కార్యకర్తలు ప్రత్యేకించి అభిమానుల కోరిక నెరవేరినట్లు అయింది .ఎన్‌టిఆర్ విగ్రహం ఏర్పాటు పట్ల పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

హంసవాహనంపైన కోదండరాముడు

బుచ్చి మార్చి 28 ప్రభాతవార్త బుచ్చిరెడ్డిపాళెంలోని కోదండరాముని ఆలయంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాలలో భాగంగా స్వామి వారు హంసవాహనోత్సవంలో భక్తులకు దర్శనమిచ్చారు.స్వామి వారు కృష్ణావతారంలో హంసవాహనం పైన భక్తులకు దర్శనమిచ్చారు.గ్రామోత్సవంలో భక్తులు స్వామి వారిని దర్శించుకొని తీర్ద ప్రసాదాలు స్వీకరించారు. కార్యక్రమాలను ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త దొడ్ల మురళీకృష్ణారెడ్డి పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో బెజవాడ నరేష్ చంద్రారెడ్డి , బెజవాడ శ్రీనాధ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు

స్వచ్ఛ రధాలను సద్వినియోగం చేసుకోండి

కోట,మార్చి28 ప్రభాతవార్త కోటలో శనివారం నిర్వహించిన స్వచ్ఛాంధ్ర. .స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా ఎంపిపి వేమారెడ్డి సౌజన్యారెడ్డి స్వచ్ఛ రథంను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తడి ,పొడి చెత్తను వేరు చేయడంపై అవగాహన కల్పించారు.అనంతరం ఎంపిడివో దీలిప్ కుమార్ మాట్లాడుతూ తడి చెత్తను వర్మి కంపోస్టుగా తయారు చేసి ఆదాయం వనరుగా మార్చుకోవాలని సూచించారు.పొడి చెత్తను స్వచ్ఛ రధాలకు అందజేసి,నిత్యావసర సరకులను తీసుకోవాలన్నారు.అనంతరం జిల్లా మైనార్టి సెల్ అధ్యక్షులు షెక్.జలీల్‌ఆహ్మద్ మాట్లాడుతూ మండలంలోని ఇంటింటి స్వచ్ఛా రథం వస్తోందని పనికిరాని ప్లాసిక్, బాటళ్లు, కవర్లు, పుస్తకాలు,అటపెట్టెలు, నూనెడబ్బాలు, ఎలక్ట్రానిక్, వస్తువులు, ఇనుము, స్టీల్ అల్యూమినం,తదితర వస్తువులు వేసి అదేధరకు మీరు నిత్యావసర వస్తువులను పొందవచ్చుని చెప్పారు.సబ్బులు, టూత్ పేస్టులు, ఉల్లిపాయయుల వంటి 20 రకాల నిత్యావసర వస్తువులు తీసుకొవచ్చున్నారు.గ్రామాలను పరిశుభ్రంగా మార్చుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో జెట్పిసీటి సభ్యులు కోటయ్య,మండల తెదేపా అధ్యక్షులు పలగాటి భాస్కర్‌రెడ్డి,జితేంద్రరెడ్డి వెంకన్నపాళెం సర్పంచ్ కె,మధుయాదవ్, ప్రధాన కార్యదర్శి టి.కోటీశ్వరరావు, పార్టీ నాయకులు, పల్లెముల్లు వెంకటకృష్ణారెడ్డి,రఘరామయ్య, తల్లం శ్రీనివాసులు, నాగేంద్ర,తదితరులు పాల్గొన్నారు.

ఇంటి దగ్గర నాన్న శవం.. పరీక్షా కేంద్రంలో కుమార్తె

వింజమూరు, మార్చి 28, ప్రభాతవార్త ఒక వైపు కన్న తండ్రి మృతదేహం కళ్లముందే ఉంది. గుండె కోతతో ఆ ఇళ్లంతా కన్నీరు మున్నీరవుతోంది. కానీ తండ్రి కన్న కలలను సాకారం చేసేందుకు, ఆ దు:ఖాన్ని దిగమింగుకుని ఓ కుమార్తె ఆత్మకూరి రేష్మా పరీక్షా కేంద్రానికి వెళ్లిన హృదయవిచారక సంఘటన శనివారం వింజమూరులో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. కలిగిరి మండలం, బీసీ కాలనీకి చెందిన ఆత్మకూరి చిన్నయ్య మార్కాపురం వద్ద జరిగిన బస్సు అగ్ని ప్రమాదంలో మృతి చెందారు. శనివారం ఉదయం చిన్నయ్య మృతదేహం స్వగ్రామానికి చేరుకుంది. తండ్రిని కోల్పోయిన బాధలో కుటుంబ సభ్యులందరూ రోధిస్తుండగా స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఫిజిక్స్ ఉపాధ్యాయులు వీర రాఘవులు వారి నివాసానికి వెళ్లి రేష్మకు ధైర్యం చెప్పారు. దాంతో విద్యార్థి కన్నీళ్లు తడుచుకుని పరీక్షకు హాజరయ్యారు. వింజమూరులోని శ్రీ నేతాజీ వికాస్ పాఠశాలలో ఏర్పాటు చేసిన కేంద్రంలో సదరు విద్యార్ధిని పదో తరగతి పరీక్ష రాసింది. ఇంటి వద్ద తండ్రి శవం ఉండగా, పుట్టెడు దు:ఖంతో ఆ బాలిక పరీక్ష రాయడం చూసి తోటి విద్యార్ధులు, ఉపాధ్యాయులు, స్థానికులు కన్నీటి పర్యంతమయ్యారు. ఎంతటి కష్టమొచ్చిన విద్యపై ఆమె చూపిన పట్టుదల తండ్రికి ఆమె ఇచ్చే నిజమైన నివాళి అని పలువురు అభివర్ణించారు.

పన్నులు చెల్లించి, పురపాలక అభివృద్ధికి తోడ్పడండి

గూడూరు, మార్చి 28, ప్రభాతవార్త గూడూరు పట్టణంలోని టవర్ క్లాక్ సెంటర్లో ఉన్న ద్రౌపది షాపింగ్ కాంప్లెక్స్ దుకాణదారులు అనేక సంవత్సరాలుగా మున్సిపాలిటీకి చెల్లించవలసిన టాక్స్‌లు చెల్లించకపోవడంతో వారి దుకాణాలను సీజ్ చేయ డం జరిగిందని దుకాణాల వారు పట్టణ ప్రజలు సకాలంలో పన్నులు చెల్లించి పట్టణాభివృద్ధి సహ కరించాలని మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు కోరారు. గూడూరు పట్టణంలోని టవర్ క్లాక్ సెంటర్ వద్ద ఉన్న ద్రౌపది షాపింగ్ కాంప్లెక్స్ దుకాణాల వారు మున్సిపాలిటీకి చెల్లించాల్సిన పన్నులు చెల్లించక పోవడంతో లక్షలాది రూపాయలు బకాయి పేరుకుపోయింది. రెండు రోజుల క్రిందట మున్సిపల్ కమిషనర్ పనులు చెల్లించాలని నోటీసులు జారీ చేశారు. శనివారం దుకాణాలను సీజ్ చేశారు. మున్సిపల్ సిబ్బందికి వ్యాపారస్తులకు వాగ్వాదం జరిగింది. ఈ సందర్భంగా పురపాలక కమిషనర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ షాపింగ్ కాంప్లెక్స్ బకాయిలు సుమారు 25 లక్షల రూపాయలకు పైగా ఉందని దుకాణదారులు దేవాదాయ శాఖకు పనులు చెల్లిస్తున్నామని చెబుతున్నారని అయితే వారు మాకు చెల్లించడం లేదని అన్నారు. రెండు రోజుల కిందట నోటీసులు అందించి నేడు సీజ్ చేయడం జరిగిందని సీజ్ అనంతరం కొంతమంది టాక్స్ చెల్లించారని వారి దుకాణాలను ఓపెన్ చేయించామని అన్నారు. వ్యాపారస్తులందరూ పన్నులు చెల్లించి పట్టణాభివృద్ధికి సహకరించాలని కోరారు.

బయోగ్యాస్ ప్లాంట్ కలకలం..దుర్వాసనతో గ్రామస్తుల ఆగ్రహం

:ఫ్యాక్టరీ మూసివేయాలని డిమాండ్తో భారీ ధర్నా

కొడవలూరు, మార్చి 28ప్రభాతవార్త:కొడవలూరు మండలం పెయ్యలపాలెం గ్రామంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. గ్రామ పరిధిలో ఉన్న రిలయన్స్ కంప్రెస్డ్ బయోగ్యాస్ ప్లాంట్ నుంచి వెలువడుతున్న దుర్వాసనతో గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్ర త్యేకంగా రాత్రి వేళల్లో గ్యాస్ విడుదల కావడం, భారీ శబ్దాలు వినిపించడం వల్ల ప్రజలు భయాందోళనకు గురవుతున్నట్లు తెలిపారు. దీనివల్ల శ్వాసకోశ సమస్యలు, వాంతులు, కళ్ల మంటలు వంటి ఆరోగ్య సమస్యలు తలెత్తుతున్నాయని, ముఖ్యంగా చిన్నపిల్లలు అనారోగ్యానికి గురవుతు న్నారని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాలుష్యం లేనివైట్ కేటగిరీ" పేరుతో అనుమతులు పొందిన ఈ ప్లాంట్ ప్రస్తుతం విషవాయువులు వెదజల్లే కేంద్రంగా మారిందని గ్రామస్తులు తీవ్ర ఆరోపణలు చేసు_న్నారు. ఈ నేపథ్యంలో గ్రామస్తులు సుభాష్ రెడ్డి, పెనాకనాగ శ్రీనివాసులురెడ్డి ఆధ్వర్యంలో భారీ ధర్నా కార్యక్రమం నిర్వహించారు.ఫ్యాక్టరీ మూసివేయాలి.. ప్రజల ప్రాణాలతో ఆటలు ఆడొద్దు" అంటూ నినాదాలు చేస్తూ ఆగ్రహం వ్యక్తం చేశారు.మాట్లాడుతూ సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి పూర్తి స్థాయి విచారణ జరిపి ప్లాంట్ను మూసి వేయాలని డిమాండ్ చేశారు. లేకపోతే తమ ఆందోళనను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

మెడికవర్ హాస్పిటల్‌లో కిడ్నీ మార్పిడి శస్త్ర చికిత్స విజయవంతం

నెల్లూరు, మార్చి 28, ప్రభాతవార్త– వైద్యం మెడికవర్ హాస్పిటల్స్, నెల్లూరులో ప్రముఖ నెఫ్రాలజిస్టు డాక్టర్ సురేష్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో అరు దైన, క్లిష్టమైన ఏబీఓ అసంగత కిడ్నీ మార్పిడి శస్త్ర చికిత్స విజయవంతంగా నిర్వహించబడింది. సాధారణంగా రక్త గ్రూపులు సరిపోని సంద ర్భాల్లో కిడ్నీ మార్పిడి చేయడం సవాల్‌గా భావిస్తారు. అయితే ఆధునిక వైద్య సాంకేతికత, ప్రత్యేక చికిత్స విధానాలు, నిపుణుల అనుభవంతో ఈ అసంగతతను అధిగమించి శస్త్ర చికిత్సను విజయవంతంగా పూర్తి చేయడం వైద్య రంగంలో గొప్ప ముందడుగుగా నిలిచింది. ఈ శస్త్ర చికిత్సలో రోగి, దాత మధ్య రక్త గ్రూపు అసంగతత ఉన్నప్పటికీ, ముందస్తు చికిత్సల ద్వారా రోగి శరీరంలో ఉన్న ప్రతికూల యాంటీబాడీలను తగ్గించి, మార్పిడి అనంతరం కిడ్నీ పనితీరు సజావుగా కొనసాగేందుకు వైద్య బృందం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంది. శస్త్ర చికిత్స అనంతరం రోగి ఎంఆర్ దాసరి చిన్నయ్య(రాజంపేట, కడప) ఆరోగ్య పరిస్థితి సంతృప్తికరంగా ఉందని వైద్యులు తెలిపారు. ఈ విజయవంతమైన మార్పిడి ద్వారా భవిష్యత్తులో రక్త గ్రూపు అసంగతత ఉన్న అనేక మంది కిడ్నీ రోగులకు ఆశాకిరణం కలిగిందని వారు పేర్కొన్నారు. డాక్టర్ సుఏష్ కుమార్‌రెడ్డి మాట్లాడుతూ ఏబీఓ అసంగత కిడ్నీ మార్పిడి అత్యంత నైపుణ్యం అవసరమైన ప్రక్రియ. మా బృందం సమిష్టి కృషితో ఈ శస్త్ర చికిత్సను విజయవంతంగా పూర్తి చేయగలిగాం అని తెలిపారు. మెడికవర్ హాస్పిటల్స్ యాజమాన్యం ఈ విజయాన్ని వైద్య రంగంలో ఒక ముఖ్యమైన మైలురాయిగా అభివర్ణిస్తూ, భవిష్యత్తులో మరిన్ని అధునాతన చికిత్సలను అందించేందుకు కట్టుబడి ఉన్నట్లు పేర్కొంది. ఈ ప్రెస్ మీట్‌లో మెడికవర్ హాస్పిటల్స్ నెల్లూరు వైద్యులు డాక్ట్ జి.గోకుల్ నచికేత్ సీనియర్ కన్సల్టెంట్ యురాలజిస్ట్, ట్రాన్సప్లాంట్ సర్జన్, డాక్టర్ రంగనాథ్, సీనియర్ కన్సల్టెంట్ అనస్థియాలాజిస్ట్, డాక్టర్ గౌతమ్ క్రిటికల్ కేర్ స్పెషలిస్టు, ఆసుపత్రి ప్రతినిధులు, మీడియా సభ్యులు పాల్గొన్నారు. ఈ విజయవంతమైన కిడ్నీ మార్పిడి ద్వారా నెల్లూరు, పరిసర జిల్లాల ప్రజలకు చెన్నై, హైదరాబాద్ వంటి మెట్రో నగరాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా, స్థానికంగానే అత్యాధునిక కిడ్నీ ట్రాన్స్‌ప్లాంట్ చికిత్సలు అందుబాటులో ఉన్నాయని మెడికవర్ హాస్పిటల్స్ యాజమాన్యం పేర్కొన్నారు.

కిమ్స్ హాస్పిటల్ నందు అరుదైన బ్లాక్ ఫంగస్ సోకిన పేషెంట్‌కు ప్రత్యేకమైనటువంటి చికిత్స

నెల్లూరు, మార్చి 28, ప్రభాతవార్త– వైద్యం బాలాయపల్లి గ్రామం తిరుపతి జిల్లాకు చెందిన 30 సంవత్సరాలు వ యసు గల రఘు అనే యువకుడు ఎలక్ట్రికల్ హై ఓల్టేజి షాక్కు వలన కా లిన గాయాలతో మా కిమ్స్ హాస్పిటల్ నందు ఈనెల 23న అడ్మిట్ అయ్యాడు. అతని కాళ్ళకి చేతులకి ఇన్ఫెక్షన్ సోకడం వలన దయాగ్నసిస్ చేసిన తర్వాత ఇది ఒక ప్రత్యేకమైనటువంటి రేర్ బ్లాక్ ఫంగస్ ఇన్ఫెక్షన్ అని పరీక్షల్లో తేలింది. అతనికి ఈ ఇన్ఫెక్షన్ ఎక్కువగా ఉండటం వలన ఏ మాత్రం ఆలస్యం జరిగినా కాలు చేయి తీసివేయాల్సినటువంటి ప్రమాదం ఉందని మా డాక్టర్లు గుర్తించారు. వెంటనే అతనికి ఆంటీ ఫంగల్ ట్రీట్మెంట్, ఆంటీ ఫంగల్ డ్రెస్సింగ్, సర్జరీ చేసి అత్యవసరమైనటువంటి వైద్యం అందించారు. ఫంగల్ ఇన్ఫెక్షన్ నుండి పూర్తిగా కోలు కున్న తర్వాత అతనికి అన్ని రకాల పరీక్షలు చేసి బ్లాక్ ఫంగస్ ఇన్ఫెక్షన్ పూర్తిగా లేదు అని నిర్ధారించుకుని కాలిన గాయాలకు స్కిన్ గ్రాఫ్టింగ్ చేసి పేషెంట్‌ని శనివారం డిశ్చార్జ్ చేస్తున్నామన్నారు. ఇటువంటి అరుదైన బ్లాక్ ఫంగస్ ఇన్ఫెక్షన్‌కి కూడా మా కిమ్స్ హాస్పిటల్ నందు మా ప్రత్యేకమైనటువంటి వైద్య బృందం డాక్టర్ బి.వన్క ప్లాస్టిక్ సర్జన్, డాక్టర్ దీప్తి, సీనియర్ మైక్రో బయాలజిస్ట్, డాక్టర్ వి.శివ రామకృష్ణారెడ్డి, హెచ్ఓడీ – ఎమర్జెన్సీ, అనస్థీషియా వైద్య బృందం కలిసి ఈ ఇన్ఫెక్షన్ గుర్తించి తగినటువంటి వైద్యాన్ని సకాలంలో అందించి పేషెంట్‌కి జరగాల్సిన ప్రమాదం నుంచి కాపాడి అతని ప్రాణాలను కాపాడారు. ఇటువంటి అరుదైన చికిత్సలను విజయవంతం చేసి పేషెంట్‌ని ఆరోగ్యంగా డిశ్చార్జి చేస్తున్నందుకు మా యొక్క వైద్య బృందాన్ని, నర్సింగ్ సిబ్బందిని యాజమాన్యం కూడా అభినందిస్తున్నాము. యూనిట్ హెడ్ అండ్ చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డాక్టర్ రోహిణి ప్రియలక్ష్మీ, చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ డాక్టర్ ఎస్.సతీష్ కుమార్, డాక్టర్ ప్రవీణ్ కుమార్ వంచి రీజినల్ సీఓఓ, మెడికల్ కోఆర్డినేటర్ డాక్టర్ శ్రీధర్‌రెడ్డి పాల్గొన్నారు.

నియోజకవర్గం అన్ని మండలాల్లో ఆవిర్భావ దినోత్సవ వేడుకలు జరపాలి

కోవూరు,మార్చి 28 పభాతవార్త : కోవూరు నియోజకవర్గంలో ఐదు మండలాల్లో ఉన్న పంచాయతీల యందు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అబి.మానులు ఆదివారం తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం దినో త్సవం సందర్భంగా ఉదయం 8.30 నుంచి 9.30 గంటల లోగా పతా కావిష్కరణ కార్యక్రమాన్ని పూర్తి చేయాలని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి తెలిపారు. ఈకార్యక్ర మాలను పూర్తి స్థాయిలో విజయవంతం చేసేలా ఐదు మండలాల్లో ఉన్న మం డల పార్టీ అధ్యక్షులు,నాయకులు, కార్యకర్తలు సమన్వయం చేసు కోవాలని ఈ సందర్భంగా ఆమె తెలిపారు.

ఆదిశంకర యూనివర్సిటీ కామన్ ఎంట్రన్స్‌ను సద్వినియోగం చేసుకోవాలి

- యూనివర్సిటీ చాన్సలర్ వంకీ అరవిందా

గూడూరు రూరల్, మార్చి 28, ప్రభాతవార్త ప్రతిభావం తులైన విద్యార్థులను గుర్తించి వారికి ఉన్నత విద్యను అందించ డమే కాకుండా వారికి ఆర్థిక సహాయం అందించేందుకు ఆది శంకర యూనివర్సిటీ, కామన్ ఎంట్రన్స్ టెస్ట్ నిర్వహిస్తుందని యూనివర్సిటీ చాన్సలర్ వంకీ అరవిందా వెల్లడించారు. గూడూరు పట్టణ సమీపంలోని ఆదిశంకర యూనివర్సిటీలో జరిగిన విలేకరుల సమావేశంలో చాన్సలర్ వంకీ అరవింద మాట్లాడుతూ ప్రతిభావంతులైన విద్యార్థులను ప్రోత్సహించేందుకు ఏప్రిల్ రెండో వారంలో ఆదిశంకర కామన్ ఎంట్రన్స్ టెస్ట్ నిర్వహిస్తుందని తెలిపారు. దీనిలో ఒకటి నుండి 10వ ర్యాంకు వరకు సాధించిన వారికి వారు ఎంచుకున్న కోర్స్‌లో 100 ట్యూషన్ ఫీజు మాఫీ చేయడం జరుగుతుందని 11 నుంచి 20వ ర్యాంకు సాధించిన వారికి 50 శాతం 21 నుండి 30 ర్యాంకు సాధించిన వారికి 25 శాతం 51వ ర్యాంక్ నుండి 100 లోపు సాధించిన వారికి పది శాతం ఫీజు రాయితీ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. పూర్తి వివరాలకు యూనివర్సిటీలో కానీ లేదా ఆన్లైన్‌లో ఉన్న వెబ్ సైట్‌లో తెలుసుకోవచ్చని విద్యార్థిని విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. ఈ సమావేశంలో మోహన్, రాజయ్య, రామయ్య, తదితరులు పాల్గొన్నారు.

ప్రగతిపథంలో కర్లపూడి
అభివృద్ధిలో సన్నారెడ్డి చెంచురాఘవరెడ్డి హవా

కోట, మార్చి 28 ప్రభాతవార్త కోట మండలం కర్లపూడి గ్రా మానికి చెందిన సన్నారెడ్డి చెంచురాఘవరెడ్డి 2009లో రాజకీయ రంగప్రవేశం చేశారు. నాటి నుంచి నేటి వరకు ప్రజాసేవే లక్ష్యంగా పనిచేస్తూ ముందుకు పోతున్నారు. గ్రామాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లాలనేది ఆయన తపన. పదవుల కన్నా ప్రజాసేవలో తృప్తి ఉంటుందన్న భావనతో చెంచురా ఘవరెడ్డి గ్రామాభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నారు. 2016 నుంచి 2021 వరకు సర్పంచ్‌గా సన్నారెడ్డి చెంచురాఘవరెడ్డి గ్రామ అభివృద్ధికి కృషిచేశారు. అనంతరం 2021 నుంచి నేటి వరకు సర్పంచ్‌గా ఆయన సతీమణి సన్నారెడ్డి రాజ్యలక్ష్మమ్మ గ్రామాన్ని ప్రగతిపథంలో నడిపించి ఆదర్శ దంపతులుగానిలిచారు. పదేళ్లపాటు వారు గ్రామాభివృద్ధికి పాటుపడ్డారు. పంచాయతీ అన్ని రంగాల్లో చెంచురాఘవరెడ్డి అభివృద్ధిచేశారు. ప్రశాంత్ నగర్‌లో ప్రజలకు సిమెంటు రోడ్డు వేయించారు. పైపులైన్ల ద్వారా మంచినీటి సౌకర్యం కల్పించారు. బిసికాలనీ, మేకలతోటలో సిమెంటు రోడ్లు పూర్తి చేశారు. చెరువునుంచి తాగునీటిని పైపులైన్ల ద్వారా అందించి అక్కడి ప్రజలకు దాహార్తి తీర్చారు. పెద్ద హరిజనవాడ నుంచి చిన్నయ్య ఇంటి వరకు గ్రావెల్ రోడ్లువేశారు. సౌన కాలువను మరమ్మతులు చేయించి పంటలకు సాగునీరు అందించారు. ప్రాథమిక పాఠశాలకు ప్రహరీగోడ కట్టించారు. తుపాను, వరదల సమయంలో ప్రజలకు భోజన వసతి కల్పించి, ప్రజల మనసుల్లో స్థానం సంపాదించారు. స్వర్ణముకి నదికి పొర్లుకట్టలకు గండ్లు పడితే పూడ్చించారు. తుపాను, వరదల సమయంలో పరిహారం కోసం అధికారులతో పోరాడి ప్రతి ఇంటికి పరిహారం వచ్చేటట్లు కృషి చేశారు. గ్రామంలోని నిరుపేదలకు పక్కాగృహాలు నిర్మించారు. చెంచురా ఘవరెడ్డి అందిస్తున్న సేవలకుగాను 2014లో అప్పటి సీఎం చంద్రబాబునాయుడు ఉత్తమసర్పంచ్‌గా పురస్కారం అందజేశారు. గ్రామంలో ప్రతి ఇంటికి మంచినీటిని అందిస్తున్నారు. గత ప్రభుత్వ హయాంలో చెత్త సంపద తయారీ కేంద్రం భవనాన్ని నిర్మించారు. గతంలో సర్పంచ్‌గా పనిచేసిన సమయంలో సన్నారెడ్డి చెంచురాఘవరెడ్డి గ్రామాన్ని అభివృద్ధి చేశారు. ఈ ఐదేళ్లు కూడా ఆయనే గ్రామాన్ని అన్నివిధాలుగా అభివృద్ధి చేశారని చెప్పవచ్చు. ప్రజాసేవ చేయాలన్న తలంపుతో రాజకీయాల్లో ప్రవేశించానని ఆయన చెప్పారు. మొదటిసారి సర్పంచ్‌గా గెలిచిన అనంతరం చెంచురాఘవరెడ్డి అందరినీ కలుపుకొనిపోతూ గ్రామానికి మంచి పాలన అందించడంతో 2021లో జరిగిన పంచాయతీ ఎన్నికల్లో కూడా ప్రజలు ఆయన సతీమణి రాజ్యలక్ష్మమ్మను సర్పంచ్‌గా గెలిపించారు.అధికారులకు ధన్యవాదాలు గ్రామాభివృద్ధి విష యంలో ఐదేళ్ల పాటు సహకరించిన అధికారులకు, ప్రజలకు సర్పంచ్ సన్నారెడ్డి రాజ్యలక్ష్మమ్మ, మాజీ సర్పంచ్ సన్నారెడ్డి చెంచురాఘవరెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

చారిత్రక ఆలయం.. శ్రీ చెన్నకేశవుని ఆలయం

- భక్తుల కోర్కెలు తీర్చే కల్పతరువు

నేటి నుండి ఆశ్రిత వత్సలుడైన శ్రీ చెన్నకేశవుని బ్రహ్మోత్సవాలు

వింజమూరు, మార్చి 28, ప్రభాతవార్త భక్తుల కోర్కెలు తీర్చే కల్పతరువు ఆశ్రిత వత్సలుడు స్వయంభు విష్ణుమూర్తి ప్రతిరూపమైన శ్రీదేవి భూదేవి సమేత శ్రీ చెన్నకేశవ స్వామి వారి బ్రహ్మోత్సవాలు ఆదివారం నుండి ప్రారంభం కానున్నాయి.

ఆలయ చరిత్ర: వింజమూరు గ్రామం ఎర్రబెల్లిపాలెంలో 1816లో ఆలయ నిర్మాణాన్ని చేపట్టి 1826 లో గర్భాలయం ప్రహరి గోపురం నిర్మించినట్లు శాసనాల ద్వారా తెలుస్తుంది. ఇందు కోసం గణపం వంశీయులు తమ ఆస్తుల్లో ఐదో వంతు ఆలయానికి కేటాయించినట్లు పెద్దలు చెబుతున్నారు. ఆలయాన్ని భగవత్ ఆరాధస్తుడైన ఒక స్వామి సందర్శించి దర్శనం అనంతరం ఆ స్వామి తీర్థం సేవించక చేతులు శుద్ధి చేసుకున్నారు. ఈ విషయాన్ని ఆలయ నిర్మాణ కర్తలు 1821 లో విజయవాడ కనకదుర్గమ్మ ఆశ్రమంలోని చక్రపాణి స్వామి దృష్టికి తీసుకెళ్లారు. ఇది విష్ణు ఆలయం కావడంచేత ఆలయానికి సంప్రోక్షణ పుణ్యాహ వచన వంటి కార్యక్రమాలు పూర్తి చేయాలని సూచించారు. ఆ మేరకు 124 లో ఒనమామలై జియ్యంగారు సపరివారంతో వింజమూరు వచ్చి దేవస్థానంలో అఖండ దీపం వెలిగించి సంప్రోక్షణ పుణ్యాహవచన కార్యక్రమాలు పూర్తి చేశారు. అప్పటి నుంచి 1985వరకు ఆలయ భూముల ద్వారా వచ్చే కౌలుతో జియ్యంగారి ఆజ్ఞల మేరకు ఆలయంలో పూజలు నిర్వహించే వారు 1986లో ప్రభుత్వం తరుపున కార్యనిర్వహణ అధికారిణి నియమించారు. 2003లో ఆలయంలో నూతనంగా వినాయక స్వామి గుడిని నిర్మించారు.

అగ్ని ప్రమాదానికి గురైన రథం: 1924లో తయారు చేసిన రథం 52 అడుగుల ఎత్తున ఉండేది. రథోత్సవం అనంతరం రథానికి చుట్టూ తాటి ఆకులతో కప్పు వేసేవారు. ఈ క్రమంలో ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు నిప్పు వేయడంతో రథం అగ్ని ప్రమాదంలో కాలిపోయింది. 1974లో నూతన రథాన్ని తయారు చేయించారు. ఇది 24 అడుగుల ఎత్తులో అత్యంత సుందరంగా రూపుదిద్దుకుంది. కాలక్రమేనా రథ చక్రాలు సిద్దమవుతున్న విషయాన్నిగమనించిన స్థానికులు ఈ విషయాన్ని అప్పటి ఉదయగిరి ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన ఆయన 50 వేల రూపాయలను అందజేశారు. ఆ సొమ్ముతో నూతన రథచక్రాలను ప్రత్యేకంగా తయారు చేయించి అమర్చారు. అప్పటి నుంచి గణపం రామానుజన్‌రెడ్డి ఆలయ ధర్మకర్తగా ఆలయ అభివృద్ధికి ఎంతో కృషి చేశారు. ప్రస్తుతం వారి వంశీయులు గణపం వెంకట రమణారెడ్డి గణపం సుదర్శన్‌రెడ్డి ధర్మకర్తలుగా ఆలయ అభివృద్ధికి భక్తుల సౌకర్యాలకు లోటు లేకుండా కృషి చేస్తున్నారు.

కార్యక్రమ వివరాలు: 29వ తేదీ ఆదివారం మొదటి రోజున అంకురార్పణతో ప్రారంభం కాగా ఉభయ కర్తలుగా వేల్చూరి పాండురంగమన్నారు వారి కుటుంబీకులు రెండో రోజు సోమవారం ధ్వజారోహణ కార్యక్రమం ఉభయకర్తలు గణపం రామాంజనేయులురెడ్డి రామమ్మ మనుమలు మనుమరాళ్లు మూడవ రోజు పొన్నమాను సేవ ఉభయకర్తలుగా కొత్తూరు భక్త బృందం కర్తలుగా ఐదవ రోజు గరుడసేవ నడిమూరు భక్తులు భయకర్తలుగా ఆరవ రోజు కళ్యాణోత్సవం ఎర్రబల్లి పాలెం భక్త బృందం ఏడవ రోజు రథోత్సవం ఉభయకర్తలుగా ముణగాల వెంకటరత్నం చక్కా గురు సత్యనారాయణ కుటుంబ సభ్యులు, ఎనిమిదవ రోజు పారువేట వసంతోత్సవం ఉభయకర్తలు వెలుగోటి తిరుపాల్ నాయుడు నరసమ్మ దంపతులు, 9వ రోజు ఏకాంతసేవ యాదాల రామ్మోహన్‌రావు మాధురి కుటుంబ సభ్యులు కాగా బ్రహ్మోత్సవాలకు లైటింగ్ సదుపాయం వీపీఆర్ చారిటబుల్ ట్రస్టు చైర్మన్ నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, కోవూరు శాసనసభ్యులు వేమిరెడ్డి ప్రశాంత్‌రెడ్డిలు సమకూరుస్తున్నారు. కావున భక్త జనాదులు వేలాదిగా వచ్చే స్వామివారి కార్యక్రమాలలో పాల్గొని తీర్ద ప్రసాదాలు స్వీకరించి పునీతులు కాగలరని కోరారు.

సిఎం పర్యటనపై కార్పొరేషన్ కమిషనర్‌కు బాధ్యతలు

నెల్లూరు కార్పోరేషన్, మార్చి 28 ప్రభాతవార్త : రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఏప్రిల్ 1న నెల్లూరు జిల్లా పర్యటన సందర్భంగా నగరపాలకసంస్థ కమిషనర్ వై.నందన్‌కు వింజమూరు ప్రాంతంలో గెస్ట్‌హౌస్ నిర్వహణ బాధ్యతలను కేటాయిస్తూ జిల్లా కలెక్టర్ కార్యాలయంనుంచి శనివారం ఆదేశాలు వచ్చాయి. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మొగిలి వెంకటేశ్వర్లతో కమిషనర్ సిఎం పర్యటనకు సంబందించిన ప్రాంతాలను పరిశీలించారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రతి నెల పంపిణి చేసే ఎన్‌టిఆర్ భరోసా కార్యక్రమంలో భాగంగా ఏప్రిల్ 1న పంపిణీ చేసే పించన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు. ఇందుకుగానూ ఇక్కడ నిర్వహించే ఏర్పాట్లు వ్యవహార బాధ్యతలను కమిషనర్ చేపటనున్నట్లు తెలిపారు. కమిషనర్ సహకులుగా దుత్తలూరు తహశీల్దార్ వ్యవహరించనున్నారు.